www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

గురువారం 16
అక్టోబర్ 2025

సంగారెడ్డి సంచిక :49 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## రూపాయి చారిత్రాత్మక పతనం

అంతర్జాతీయ ద్రవ్య మార్కె ట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడి పోయింది. రూపాయి చరిత్ర లోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88. 81కు పతన మయ్యింది. భారత్ పై అమెరికా వేసిన భారీ టారి ఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపా యిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణా మాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు
# కొత్త చిక్కు




- ఈ కేవైసీ ఉంటేనే బ్యాంక్ ఖాతాలోకి డబ్బులు!
- సాంకేతిక లోపంతో ఇబ్బందులు పడుతున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు
- ఈ కేవైసీ పొందిన బ్యాంకు ఖాతాలకే సాయం అందిస్తున్న ప్రభుత్వం
- పలు కారణాలతో బ్యాంకు అకౌంట్‌ను హోల్డ్‌లో పెట్టిన అధికారులు

హైదరాబాద్

ఇందిరమ్మ లబ్ధిదారులకు సాంకేతిక లోపం చిక్కులు తెచ్చిపెడుతోంది. పనులు ప్రారంభించే ముందు యాప్‌లో ఏ బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేశారో వాటిలోనే రాష్ట్ర ప్రభుత్వం విడతల వారీగా సాయం డబ్బులను విడుదల చేస్తోంది. గత కొద్ది రోజులుగా ఈ కేవైసీ పొందిన బ్యాంకు ఖాతాలకే ప్రభుత్వం సాయం అందిస్తోంది. దానికి ఫలితంగా లబ్ధిదారులు ముందుగా అందించిన బ్యాంకు ఖాతాలకు కాకుండా ఈ కేవైసీ పొందిన ఖాతాల్లోనే (లబ్ధిదారుడి ఆధార్‌తో అనుసంధానమైన వేరే ఖాతా) జమ చేస్తుండటంతో లబ్ధిదారుల కు చిక్కులను తెచ్చిపెట్టినట్లయింది. ఈ కేవైసీ పొందిన కొన్ని ఖాతాలు ఉపయోగించడం లేదని, మరికొన్ని అప్పులు - మిగతా3లో



## వ్యూహకర్త వ్యూహం..
## సొంతింట్లో క్లిక్ అవుతుందా?

- ఎన్నికల విషయంలో మునుపటి అనుభవం, పుట్టిన నేలపై అభిమానంతో ముందుకెళ్తున్నారు
- ఈ ఎన్నికల్లో పీకే గేమ్ ఛేంజర్ అవుతారా? లేదా? అనే విషయం ఆసక్తిగా మారింది.
- సరికొత్త రాజకీయ పంథాతో బిహారీల్లో ఆశలు చిగురించే ప్రయత్నం చేస్తున్నారు పీకే

## కేసీఆర్‌పై
# పోరుబాట!



- నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా.. కవిత సంచలన ప్రకటన
- జాగృతి జనం బాట పేరుతో యాత్ర.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుంది
- ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటాం
- జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతా
- సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటాం

## 18న బీసీ సంఘాల బంద్‌కు
# బీఆర్ఎస్ మద్దతు

- బీసీల విషయంలో కాంగ్రెస్‌ది చిత్తశుద్ధి లేని శివపూజ
- బీసీ రిజర్వేషన్లపైన మా పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా మా పార్టీ చెప్పింది
- గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించింది
- కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదు.
- పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా అనుకూలంగా పాస్ అవుతుంది
- బీజేపీ నేతలు బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రధాని నరేంద్ర మోదీ దగ్గరికి తీసుకెళ్తే మేము వచ్చి మద్దతు ప్రకటిస్తాం.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నది చిత్తశుద్ధి లేని శివ పూజ లాంటిది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పార్లమెంట్‌లో చేయాల్సిన పనిని శాసన సభలో చేసి.. నెపాన్ని ఇతరుల మీద తోసేసే కాంగ్రెస్ ప్రయత్నం మంచిది కాదు అని కేటీఆర్ హితవు పలికారు. బీసీ ఐకాస ధర్నాకు బీఆర్ఎస్ నైతిక మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీసీ జేఏసీ - మిగతా3లో





## 2040లో చందమామపైకి భారత వ్యోమగామి

- ఇస్రో చీఫ్ నారాయణన్
- 2027లో చేపట్టబోయే మానవసహిత అంతరిక్షయాత్ర మిషన్ ట్రాక్‌లో ఉంది
- 2040 నాటికి తొలి మానవసహిత చంద్రయానం చేపట్టాలని ప్రధాని దిశానిర్దేశం చేశారు
- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలకపాత్ర పోషిస్తుంది

## రిజర్వేషన్లు తేలిన తర్వాతే
# ఎన్నికలు

- హైకోర్టు బ్రేక్ వేసినా, బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కు తగ్గేదే లేదంటోంది తెలంగాణ ప్రభుత్వం.
- తాజాగా సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు
- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 9పై ఇటీవల హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే.
- పూర్తి ఆర్డర్ కాపీని పరిశీలించిన తరువాత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది
- ఇప్పుడున్న పరిస్థితుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా స్థానిక ఎన్నికలకు వెళితే పరువుపోవడం ఖాయమనే అభిప్రాయంలో హస్తం నేతలున్నట్లు సమాచారం




హైదరాబాద్

హైకోర్టు బ్రేక్ వేసినా, బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కు తగ్గేదే లేదంటోంది తెలంగాణ ప్రభుత్వం. తాజాగా సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 9పై ఇటీల హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. పూర్తి ఆర్డర్ కాపీని పరిశీలించిన తరువాత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా స్థానిక ఎన్నికలకు వెళితే పరువుపోవడం ఖాయమనే అభిప్రాయంలో హస్తం నేతలున్నట్లు సమాచారం. అలా అని స్థానికసంస్థల ఎన్నికలను వాయిదా వేస్తే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు విషయంలో నష్టపోతామనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. బీసీలకు 42శాతం రిజర్వేన్ల హామీలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన సర్వే చేపట్టారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సర్వే నివేదిక ఆధారంగా రాష్ట్రంలో బీసీలు 57.6శాతం ఉన్నట్లు లెక్కలు తేల్చారు. ఈ లెక్కల ఆధారంగానే 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జీవో9 విడుదల చేశారు. ఇంతా చేసీ ఇప్పుడు హైకోర్టు తీర్పుతో ఆగిపో?తే , చేసిందంతా వృథా - మిగతా3లో



## ప్రాణాంతక ఇంజెక్షనా? ఉరిశిక్షా?

- ఆప్షన్ ఇవ్వలేమన్న కేంద్రం
- కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య
- "అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి

## భారత్‌పై పనిచేయని టారిఫ్

- డొనాల్డ్ ట్రంప్ భారత్ మీద 50 శాతం టారిఫ్ అమలు చేస్తున్నారు
- ఆయన విధించిన టారిఫ్‌లు భారతదేశ జీడీపీ వృద్ధిపై ఎలాంటి ప్రభావం చూపడం లేదు
- అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ స్థూల దేశీయ ఉత్పత్తి వృద్ధి రేటు అంచనాను 6.6 శాతానికి పెంచింది
- మొదటి త్రైమాసికంలో బలమైన ఆర్థిక వృద్ధితో ఈ అంచనా పెరిగింది



## 57 మంది అభ్యర్థులతో జేడీయూ తొలి జాబితా

- సీట్ల కేటాయింపు విషయంలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌ఎడీఏ)లో తర్జన భర్జనలు
- ఈ జాబితాలో పలువురు సీనియర్ నేతలు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు
- రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న విజయ్ కుమార్ చౌదరి.. సరాయ్ రంజన్ నుంచి పోటీ చేయనున్నారు



## బీజేపీ ఆఫీసులో ఉద్రిక్తత..
# తన్నుకున్న నేతలు



- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీసీ సంఘం నేతల ఆదిపత్య పోరు
- ఆర్.కృష్ణయ్య వర్గీయుల మధ్య ఆదిపత్య పోరు
- ఒకరిపై ఒకరుం చేయి చేసుకున్న వైనం

హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. రాష్ట్ర బీజేపీ ఆఫీస్‌లో బీసీ నేతల మధ్య కొట్లాట తీవ్ర కలకలం రేపింది. తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య.. ఎదుటే నేతలు ఇలా తన్నుకోవడం విశేషం. దీంతో, ఈ ఘటన తీవ్ర చర్చకు దారి తీసింది. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్.కృష్ణయ్య వర్గీయుల మధ్య ఆదిపత్య పోరు బగ్గుమంది. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో చినుకు చినుకు గాలివానై తారా స్థాయికి చేరుకుని ఒకరిపై ఒకరుం చేయి చేసుకున్నారు. ఆర్.కృష్ణయ్య వర్గీయులయిన బీసీ సంఘము నేతలు గుజ్జ సత్యం, గుజ్జ కృష్ణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు తో ఫోటోలు దిగే సమయం లో ఆదిపత్య పోరు కొట్టొచ్చినట్లు కనబడింది. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ను సంఘం - మిగతా3లో

# ప్రైవేట్ విద్యా సంస్థ కు మద్దతు గా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ కి వినతి




**సామాన్యుడి అస్త్రం జనగామ :** నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజు పాఠశాలలు నడుపుతున్న ప్రైవేటు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొదల లవ కుమార్ దాసగాని సుమ ప్రైవేట్ విద్యాసంస్థకు మద్దతుగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొదల లవకుమార్ దాసగాని సుమ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ సెలవు రోజు పాఠశాలను నడుపుతున్న ప్రైవేటు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రభుత్వ ఉద్యోగి చర్యలు తీసుకోవాలన్నారు బచ్చన్నపేట మండల కేంద్రంలోని వాణి హై స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజు పాఠశాల నడుపుతూ విద్యార్థులపై అధిక ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు ఈ విషయమై ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాలకు వెళ్లి యాజమాన్యాన్ని ప్రశ్నించగాదానికి సంబంధించి ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు జోక్యం చేసుకొని ప్రైవేట్ పాఠశాలలకు మద్దతుగా మాట్లాడుతూ అడిగిన ఎస్ఎఫ్ఐ నాయకులపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు నా పాఠశాల నా ఇష్టం వచ్చినట్టు నడుపుకుంటాను మీరు నన్ను ఏం చేయలేరు అంటూ దురుసుగా ప్రవర్తించారన్నారు ప్రతి ఉపాధ్యాయుడు ప్రభుత్వ ఉద్యోగి అయ్యుండి ప్రైవేట్ విద్యా సంస్థకు మద్దతుగా పలకడం సబబు కాదన్నారు తక్షణమే ఆ ప్రభుత్వ ఉపాధ్యాయుని విధులను గురించి తొలగించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మామిడాల రమేష్ జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మిశెట్టి ఆర్య జిల్లా కమిటీ సభ్యులు మురళీకృష్ణ మనిత్రాజ్ అనిల్ చరణ్ తదితరులు పాల్గొన్నారు

# జనగామ మున్సిపల్ కార్యాలయం ముందు ఎసిరెడ్డి నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మున్సిపల్ పౌర సేవలు కల్పించాలని డిమాండ్



**సామాన్యుడి అస్త్రం జనగామ :** అనంతరం మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి కి డిమాండ్లతో కూడిన మెమోరాడం ఇవ్వడం జరిగింది జనగామ పోరాటాలు ఉద్యమాలతో ఏర్పడిన జనగామ జిల్లాకు ప్రజలకు అందుబాటులో కలెక్టరేట్ ఉన్నది అంటే అది ఏసి రెడ్డి నగర్ గుడిసే వాసులు నాడు త్యాగం చేసిన ఫలితమే వారికి పునరావాసం పథకం కింద ఎల్లంల రోడ్డుకు నిర్మించిన రెండు పడకల గదుల ఇండ్లలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సరియైన కరెంటు సౌకర్యం మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం వారిని వారి త్యాగాన్ని విస్మరించడమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు ఈరోజు జనగామ మున్సిపల్ కార్యాలయం ముందు ఎసిరెడ్డి నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మున్సిపల్ పౌర సేవలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా వారు మాట్లాడుతు. జనగామ జిల్లా కోసం పోరాడిన వారిలో నాటి ఏసి నగర్ గుడిషావాసులు ముందు వరుసలో ఉన్నారని అలాగే జిల్లా ఏర్పడ్డాక ప్రజలందరి కోసం అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలు యువజన సంఘాలు కోరిక మేరకు ఇండ్లు స్థలాలు త్యాగం చేసిన వారికి జనగామ పట్టణానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించారు అక్కడ సరైన వసతులు లేక అంతర్గత సిసి రోడ్లు డ్రైనేజీ లేక వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే మురుగునీరు ఇండ్ల మధ్య నిలిచి దోమలు ఈగలు తో రోగాల బారిన ప్రజలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఏసిరెడ్డి నగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీలో ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి మోడల్ కాలనీగా పట్టణంలో అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి కి డిమాండ్లతో కూడిన మెమోరాడం ఇచ్చారు ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇరి అహల్య జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి విజయేందర్ బిట్ల గణేష్ గంగాపురం మహేందర్ పట్టణ కమిటీ బూడిది ప్రశాంత్ పల్లెర్ల లలిత పందిళ్ళ కళ్యాణి శాఖ కార్యదర్శిలు పాము బిక్షపతి బూడిద శ్రీకాంత్ సోల్తి రాములు చిదురాల ఉపేందర్ ఎండి మునీర్ కుంటి మురళి గాడి శివ మారబోయిన మల్లయ్య ధరావత్ గంగమ్మ అంజమ్మ బండి సిద్ధమ్మ చీర రజిత బిట్ల లక్ష్మి ఎర్ర రజిత రా మల్లయ్య నానగిరి సోమేశ్ సంపత్ ఎల్లయ్య షాడ సునీత తాంద్ర సునీత నాగిళ్ల పద్మ గజ్వేల్లి మానస పసులాది ఎల్లమ్మ బొట్ల ఎలేంద్ర కళ్లెపు స్వప్న బచ్చ పారిజాత శనిగేచర్ల శిరీష యాదలక్ష్మి అశోకు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం రిటైర్డ్ ఉద్యోగులబకాయిల సాదన కమిటీ ఆధ్వర్యంలో




**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం రిటైర్డ్ ఉద్యోగులబకాయిల సాదన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనైనది నిరసన కార్యక్రమం జిల్లా అధ్య క్షుడు బి లక్ష్మయ్య అధ్య క్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో లక్ష్మయ్య మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైర్ అయిన ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు 18 నెలల నుండి బకాయిలు చెల్లించకుండా జాప్యం చేయడం వల్ల రాష్ట్రం లో రిటైర్మెంట్ అయిన ఉద్యోగఉపాధ్యాయలు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని బకాయి లు చెల్లించకపోవడం తో పిల్లల పెండ్లి చేయలేక ఇల్లు కట్టుకోలేక, చేసిన అప్పులు తీర్చలేక బ్యాంకు ఇఎమ్ఐ లు చెల్లించలేక నానా ఇబ్బందులకు గురవుతూ ఆరోగ్యాన్ని బాగుచేసుకోలేని దయనీయ మైన స్థితి లో ఉన్నాము. బకాయిలు రాక రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 26 మంది పెన్షన్ దారులు కృంగిపోయి అప్పులు బాదలు బరించలేక చనిపోవడం జరిగింది అన్నారు కార్యక్రమంలో సంఘీభావం తెలిపిన టీపీడీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్, హరిబాబు, టిఎస్జిఆర్ఇఎ, ప్రదాన కార్యదర్శి, అంబటి రాజయ్య తదితరులు పాల్గొని మాట్లాడతు ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే బకాయిలను చెల్లించి పెన్షన్ దారుల చావులను ఆపాలని అన్నారు గౌరవ అధ్యక్షుడు మిరియాల రమేష్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఇంద్ర సేనారెడి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మాబాదను మానవతాదృకపదంతో ఆలోచించి బకాయిలను వెంటనే చెల్లించి మాకుటుంబాలను ఆదుకోవాలి అని అన్నారు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది కార్యక్రమంలో జి.కృష్ణమూర్తి రామచందర్ కురుముల, యాదగిరి.పి రవీందర్, చలపతి రెడ్డి, డివిఎల్ఎన్ మూర్తి, బి శ్రీనివాస్, రాములు, కృష్ణమూర్తి, దాదాపు 50 మంది పెన్షన్దారులు హాజరయ్యారు రిటైర్డ్ ఎంప్లాయిస్ బకాయి ల సాదన కమిటి జనగామ జిల్లా

## మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకల్లో పాల్గొన్న పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు భారతదేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకల్లో పాల్గొన్న పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం క్షిపణి శాస్త్రవేత్త. సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన కలాం భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఆయన. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించారు. తమిళనాడు లోని రామేశ్వరంలో పుట్టి పెరిగాడు. తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించాడు. చెన్నైలోని మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టాపొందాడు. ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలు అధిరోహించిన ఆయన జీవిత ప్రస్థానం నిజంగా అద్భుతం. దేశం కోసం పెళ్లి చేసుకోకుండా బ్రహ్మచారిగా ఉండిపోయిన ఆయన అనితర సాధ్యమైన విజయాలను తన ఖాతాలో వేసుకున్నారు అని ఈ సందర్భంగా ఆ మహనీయుడు భారతదేశానికి అందించిన సేవలను గుర్తు చేసి ఘనంగా నివాళులు అర్పించిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మండల యూత్ అధ్యక్షుడు సతీష్, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 18 వ తేదీన నిర్వహించబోయే జనగామ బందు ను బీసీ సంఘాలు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా జనగామ లో బీసీ జేఏసీ ఆధ్వర్యం లో రౌండ్ టేబుల్ సమావేశం జనగామ జిల్లా కేంద్రం లోని కురుమ సంఘం భవనం లో ఇవ్వాళ అన్ని బీసీ సంఘాల నేతలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు, అనంతరం నిర్వహించిన మీడియా సమావేశం లో నేతలు మాట్లాడుతూ ప్రభూత్వం బీసీ లకు 42% రిజర్వేషన్ అమలు చేసే విధంగా ముందడుగు వేస్తే ఇవ్వాళ అగ్రవర్ణాలు ఆ రిజర్వేషన్ ను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు, ముఖ్యంగా బీసీలకు రాజ్యాధికారం రాకుండా అగ్రవర్ణాలు అడ్డుకుంటున్నాయని దీనికి బీసీ సంఘాలు అంత ఒక తాటి పై కి వచ్చి నిలబడాలని, అందులో భంగంగా ఈ నెల 18 వ తేదీన జనగామ జిల్లా బందుకు బీసీ నేతలు అందరూ ఏ పార్టీ లో ఉన్న ఒక్కటిగా నిలబడి వెనకబడిన బీసీల ను 42% రిజర్వేషన్ తో రాజ్యాధికారం సాధించుకోవాలని పిలుపునిచ్చారు

## జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమా



**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఈరోజు వేల్పు కుండ లాస్య, ధీరన్, పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు వేల్పు కొండ మంజుల మహేందర్ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద ఘనంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి తమ పిల్లల జన్మదిన వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు వారి పుట్టినరోజు పెళ్లిరోజు వేడుక సందర్భంగా నిరాశ్రయులకు అనాధలకు ఒక పూట ఆకలిని తీర్చాలని తీర్చే విధంగా అన్నదాన కార్యక్రమాలతో ఆకలి తీరుస్తూ మనవత్వాన్ని చాటుకుంటున్నారని ఈరోజు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన లాస్య ధీరన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు అంజి మామ కొయ్యడ రవి పండుగ నరేష్ బింగి నరసింహులు బొట్ల సాయి జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంధ కుమారస్వామి వేల్పుకొండనర్సింహులు,బొల్లపల్లి కుమారస్వామి, సత్తయ్య, యాదగిరి, మురళి,వెంకటస్వామి సుమన్, రవి, శేఖర్ విజయ్,అజయ్,రాజు తదితరులు పాల్గొన్నారు

## ఏన్కూర్ లిటిల్ ఫ్లవర్ చిన్నారుల వినూత్న విజ్ఞాన యాత్ర

### పరిసరాల సంస్థలపై ప్రత్యక్ష అవగాహన కల్పించడం కొరకు



**సామాన్యుడు అస్త్రం వైరా :** లిటిల్ ఫ్లవర్ స్కూల్లో చదువును తరగతి గదులకే పరిమితం చేయకుండా, పరిసరాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించేందుకు ఏన్కూర్ మండలంలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల వారు బుధవారం ప్రీ-ప్రైమరీ చిన్నారుల కోసం విజ్ఞాన యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో భాగంగా విద్యార్థులు పోలీస్ స్టేషన్, పోస్ట్ ఆఫీస్, వైద్యశాల, బ్యాంక్ వంటి ముఖ్య సంస్థలను సందర్శించారు. పోలీసులు, డాక్టర్లు, పోస్ట్ సిబ్బంది, బ్యాంక్ ఉద్యోగుల పని తీరును, వారి సామాజిక పాత్రను గురించి చిన్నారులు నేరుగా తెలుసుకున్నారు. యూనిఫాంలు, వాహనాలు, పరికరాలు, తపాలా పెట్టెలు వంటి వాటిని ఆసక్తిగా గమనించారు. సాంప్రదాయ బోధన పద్ధతులకు భిన్నంగా జరిగిన ఈ యాత్ర ద్వారా పిల్లల్లో సామాజిక అవగాహన, పరిశీలనా శక్తి, నేర్చుకోవాలనే తపన పెరుగుతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావు, కరస్పాండెంట్ వి. వెంకట సాయి, ప్రీ-ప్రైమరీ ఇన్చార్జ్ స్వాతి, ఉపాధ్యాయులు, యాజమాన్యం పాల్గొన్నారు.

## మాగంటి సునీతపై మంత్రి పొన్నం వ్యాఖ్యలు హాస్యాస్పదం

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



**సామాన్యుడు అస్త్రం వైరా :** జుబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లిన సమయంలో దివంగత మాగంటి గోపీనాథ్ చేసిన సేవలను గుర్తుచేసుకొని ప్రజలు సునీతని పలుకరిస్తుంటే ఉద్వేగానికి గురై కంట్లో నీళ్లు రావడం సహజమన్నారు. దీన్ని ఓట్లకోసం బీఆర్ఎస్ పార్టీ సునీతను ఏడిపిస్తుందని మాట్లాడడం దుర్మార్గమన్నారు. ఒక మహిళపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిసున్నామని అన్నారు. మహిళను గౌరవించని మంత్రి జుబ్లీహిల్స్ లో ఏ విధంగా ఓట్లు అగుతారని ఆయన ప్రశ్నించారు. జుబ్లీహిల్స్ ఓటర్లు చాలా తెలివైన వారని, బుల్డోజర్ల కాంగ్రెస్ ను పడగొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్ గెలిచి సీటును నిలబెట్టుకుంటుందని చెప్పారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కూడా అధికారంలోకి బీఆర్ఎస్ పార్టీనే వస్తుందని తెలిపారు.

# మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఫేక్ సర్టిఫికెట్స్ వ్యవహారం ఎటు తేల్చని ప్రిన్సిపాల్

**జెన్యూనిటీ వచ్చింది మరి చర్యలు ఏవి?**

**ప్రస్తుతం మెయిల్ ద్వారా వచ్చిన కాఫీను ప్రిన్సిపాల్ ఎందుకు ఇవ్వడం లేదు?**

**గతంలో మెయిల్లో వచ్చిన జెన్యూనిటీ కి ప్రస్తుతం మెయిల్లో వచ్చిన జన్యునిటీ కి తేడా ఏంటి?**

**చదువు కొన్న వారు జాబ్ లో ఉంటే చదువుకున్న వాళ్ళు రోడ్డు పాలవుతున్నారు**

**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు గత రెండు నెలలుగా ఫేక్ సర్టిఫికెట్స్ తొ తెలుగు గెస్ట్ ఫ్యాకల్టీ గా ఒక మహిళ జాబ్ పొందినది అని ఇదే జాబ్ కు పోటీపడిన మరో మహిళ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడంతొ మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏం జరుగుతుంది అని మణుగూరు ప్రజలు చర్చించుకోవడం మొదలైంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే

**25 జులై 2025 అతిధి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం**

మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిధి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రకటన ఇచ్చారు. కళాశాలలో ఇంగ్లీష్ రెండు, తెలుగు ఒకటి, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ ఒకటి, అర్థశాస్త్రం ఒకటి, రాజనీతి శాస్త్రం ఒకటి ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఆయా పోస్టుల అభ్యర్థులు పీజీలో 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టి అభ్యర్థులు 50% మార్కులు కలిగి ఉండాలని, నెట్ సెట్, పీహెచ్డీ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.

**28 జులై 2025 కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూ**

కొత్తగూడెంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 28 జూలై 2025 తేదీన త్రీ సభ్య కమిటీ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి అతిధి అధ్యాపక పోస్టులకు హాజరైన వారి ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. ఈ ఇంటర్వ్యూలో తెలుగు పోస్టుకు, ఇంగ్లీష్-1 పోస్టుకు, ఇంగ్లీష్-2 పోస్టుకు, రాజనీతి శాస్త్రం పోస్టుకు, అర్థశాస్త్రం పోస్టుకు, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ పోస్టుకు ఎంపిక అయినట్టు అభ్యర్థులను ధ్రువీకరించారు.

**త్రీసభ్య కమిటీ మోసాని పసిగట్టిన తెలుగు పోస్టు కు దరఖాస్తు చేసిన మహిళ**

అసలు కథ మొత్తం బయటకు వచ్చింది ఇక్కడే తెలుగు పోస్టు కు ఎంపిక అయిన మహిళకు త్రిసభ్య కమిటీ అన్ని విధాలుగా సహకరించిందని దానికి గల కారణాలు ఆమె ఇచ్చిన పీహెచ్డీ సర్టిఫికెట్స్ లో అనేక లోపాలు ఉన్నాయి. ఒక్కొక్క సర్టిఫికెట్స్ లో అన్ని లోపాలు ఉన్న త్రీసభ్య కమిటీ చూసి చూడనట్టు వదిలేయడమే అనుమానాలకు తావిస్తుంది. ప్రతి సర్టిఫికెట్లో లోపం ఉన్నప్పుడు పరిశీలించి ఆ మహిళను అనర్హతగా ప్రకటించకుండా తనకే జాబు ఇవ్వడం పెద్ద ప్రశ్నగా మారింది. సాధారణ వ్యక్తి కూడా అన్ని లోపాలు కనిపిస్తుంటే కాలేజీలు నడిపిస్తూ ఇంటర్వ్యూలు చేసిన త్రిసభ్య కమిటీకి ఆ లోపాలు కనిపించలేదా లేక ఆ మహిళకు పూర్తిగా సహకరించారా అని చర్చ నడుస్తోంది. ఆదివాసీ మహిళ ఆర్టిఐ సమాచారాన్ని సేకరించి సమర్పిస్తే ప్రామాణికం కాదన్న ఐడి కాలేజీ ప్రిన్సిపాల్. ఆర్టిఐ ద్వారా సదరు మహిళ సర్టిఫికెట్స్ సేకరించి లోపాలను గుర్తించి త్రిసభ్య కమిటీ చైర్మన్ ఐడి కాలేజీ ప్రిన్సిపాల్ కి చూపినప్పుడు "ఎంత పెద్ద విశ్వవిద్యాలయం అయినా క్లర్క్ సరిగా లేకపోతే ఇలాంటి తప్పులే దొర్లుతాయి" అని లోపాలను కప్పి పుచ్చుతూ నిర్లక్ష్యంగా వ్యవరించడం పట్ల ఆ సర్టిఫికెట్స్ గురించి వారికి ముందే అవగాహనా ఉందని అనుమానం వ్యక్తం అవుతుంది. ఆర్టిఐ చట్టం గురించి ఆదివాసులకు తెలియదనా... లేక అధికారులకు తెలియకనా?

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ని నిలదీసిన మణుగూరు ఆదివాసి జేఏసీ**

మణుగూరు ఆదివాసీ జేఏసీ ని పోలేబోయిన నవీన సంప్రదించగా బెనారస్ హిందూ యూనివర్సిటీ నుండి ఆర్టిఐ ద్వారా తమ కాలేజీ నందు సదరు మహిళ పీహెచ్డీ చేయలేదని ఇచ్చిన ఆధారంతో మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నిలదీయగా పోలేబోయిన నవీనాను విధుల్లోకి తీసుకుంటామని ఫేక్ సర్టిఫికెట్స్ తో పక్కదారి పట్టించిన మహిళపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తానని హామీ ఇచ్చారు. ఇదే రోజు మణుగూరు ఆదివాసీ జేఏసీ పోలీస్ స్టేషన్లో కూడా పిర్యాదు చేయడం జరిగింది. విషయం న్యూస్ పేపర్ ప్రకటనల్లో కూడా వచ్చింది.


**తరువాత రోజు మాట మార్చిన ప్రిన్సిపాల్**


బెనారస్ హిందూ యూనివర్సిటీ నుంచి మెయిల్ ద్వారా జెన్యూనిటీ సర్టిఫికెట్ వచ్చిందని మాట మార్చడంతో అనుమానం వచ్చి మెయిల్ పరిశీలించగా వచ్చిన మెసేజ్ ఆ మహిళ భర్త మెయిల్ నుంచి ఫార్వర్డ్ మెసేజ్ గా వచ్చింది. అయినా మెయిల్ ద్వారా వచ్చిందే పరిగణలోకి తీసుకొని ఆర్టిఐ ద్వారా సమాచారం జెన్యూనిటీ కాదని ప్రిన్సిపాల్ తో పాటు ఇద్దరు లెక్చలర్స్ వాదించడం చూసి అక్కడ ఉన్న వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు. కళాశాలకు వచ్చిన జెన్యూనిటీ మెయిల్ ఫార్వర్డ్ టెక్ట్ మెసేజ్ అని మణుగూరు ఆదివాసీ జేఏసీ ప్రిన్సిపాల్ ని నిలదీయడంతో మణుగూరు డిఎస్పి కి, సైబర్ క్రైమ్ కి కంప్లైంట్ చేస్తానని చెప్పిన ప్రిన్సిపాల్ నెల రోజులు గడిచినా ఇప్పటి వరకు ఎలాంటి విచారణ జరగకపోవడంతో ఇందులో ప్రిన్సిపాల్ ప్రమేయం కూడా ఉందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఫేక్ మెయిల్ అని తెలిసి కూడా ఎందుకు అలా వాదించరో అంతుపట్టని విషయం. ఇదే విషయాన్ని మణుగూరు పోలీస్ స్టేషన్ సిఐ నాగబాబుకి 08 సెప్టెంబర్ 2025న ఫిర్యాదు చేయగా ప్రిన్సిపాల్ ను పోలీస్ స్టేషన్ కి పిలిచి వివరణ కోరగా 20 సెప్టెంబర్ 2025 తేదీ వరకు సమయం ఇస్తే ఆమె సర్టిఫికెట్స్ ఒరిజినలా కాదా తేల్చి మణుగూరు సీఐ నాగబాబుకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తానని చెప్పారు.

**పోలీస్ స్టేషన్లో గడువు దగ్గర పడుతుండడంతో వాడిన తీర్మాన అస్త్రం**

పోలీస్ స్టేషన్లో 20 సెప్టెంబర్ 2025 తేదీన ఫేక్ సర్టిఫికెట్ గురించి పూర్తి వివరాలుతో ఎవ్వరి పై చర్యలు తీసుకోవాలో పిర్యాదు చేస్తానన్నా గడువు సమీపిస్తుండంతో 15రోజుల్లో తన జెన్యూనిటీ నిరూపించుకోవాలని 17 సెప్టెంబర్ 2025న త్రీసభ్య కమిటీ తీర్మానం ద్వారా పంపించి, ఎంపికైన తెలుగు గెస్ట్ లెక్చరర్ కి ఎఫ్ఆర్ఎస్ హాజరు నిలిపి వేస్తున్నామని,15 రోజుల్లో తను జెన్యూనిటీ నిరూపించుకుంటే ఫిర్యాదుదారులపై తగిన చర్యలు తీసుకొని ఆమెకు జరిగిన నష్టమును భరించే విధంగా తీర్మానం తయారు చేశారు. జన్యునిటీ నిరూపించుకోకుంటే ఎలాంటి చర్యలు తీసుకుంటారో నవీనకు జరిగిన నష్టమును ఎవరి ద్వారా భర్తీ చేస్తారో ఈ తీర్మానంలో పేర్కొనకపోవడం ఆశ్చర్యమేసింది. నామమాత్రాంగానే ఎఫ్ఆర్ఎస్ హాజరు నిలిపివేశారు తను మాత్రం ప్రతిరోజు కళాశాలలో, స్టాఫ్ రూమ్ లో దర్శనమివ్వడం మరో విశేషం.







**స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందన కరువు**

ఏజెన్సీ ఏరియాలో ఆదివాసి మహిళకు అన్యాయం జరిగిందని సాక్ష్యధారాలతో ఆదివాసీ ఎమ్మెల్యే ను కలిసి వివరించగా ఇప్పటి వరకు ఎమ్మెల్యే తరపునుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఉన్నత అధికారులకు ఈ కేసును చూడమని చెప్పిన సందర్భం కూడా లేదు. గిరిజన రిజర్వేషన్లు ద్వారా ఎమ్మెల్యేగా ఎంపికై అదే వర్గానికి అన్యాయం జరుగుతున్న చెల్లించకపోవడం ఆదివాసి సంఘాలు గ్రహించాలి. జిల్లా ఉన్నతాధికారులైన భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఏఎస్ కి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ కి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ ఐపిఎస్ కు పిర్యాదు చేసినా ఎటువంటి విచారణ చేపట్టలేదు. బాధితురాలికి ఎటువంటి న్యాయం జరగలేదు. దీన్నిబట్టి విద్యా శాఖలో ఎటువంటి అవకతవకలు జరిగిన అధికారుల అండదండలతో శిక్షల నుంచి సునయాసంగా బయటపడవచ్చని తేటతెలమవుతుంది. విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ బాల భాస్కర్ కి ఫిర్యాదు చేసి నెల గడుస్తున్న విచారణ చేయడం గానే ఒక కమిటీ వేయడం గానే ఏదైనా ఏజెన్సీకి అప్పగించడం గాని చేయలేదు విద్యాశాఖలో ఇలాంటి నిర్లక్ష్యం వల్ల విద్యాశాఖ మొత్తం భ్రష్టు పట్టిపోతుంది. మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఫేక్ సర్టిఫికెట్స్ ల వ్యవహారం నాన్సుతుండడంతో చదువు కొన్న వారు జాబు లో ఉంటే చదువుకున్న వారు రోడ్డు పాలవుతున్నారు. పోలీస్ శాఖ ఫేక్ సర్టిఫికెట్స్ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకొని దీని వెనక ఉన్న అందరిని బయటకు తీసి న్యాయాన్ని కాపాడాలి.


## పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి

**దీపావళి కి కూడా పస్తులు ఉండాల్సిందేనా .**



**సామాన్యుడు అస్త్రం వైరా:** రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ సమగ్ర శిక్ష లో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులకు ఇచ్చే వేతనాలు సరైన సమయం లో ఇవ్వకపోవడం తో వాళ్ళ బ్రతుకులు అగమ్య గోచరంగా మారాయి. సరైన సమయంలో వేతనాలు అందకపోవడంతో కొంతమంది ఉద్యోగులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు విధితమే. బుధవారం సమగ్ర శిక్ష ఉద్యోగుల ఎం ఆర్ సి మెసెంజర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రగిరి ఒక ప్రకటనలో పేర్కొంటూ కొన్ని సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నామని. పెరిగిన నిత్యవసర ధరలతో కుటుంబ పోషణ భారాన్ని మోయలేక నిరాశకు, నిస్పృహ లోనై సగటున్న ప్రతి నెలకు ఇద్దరు చొప్పున గుండెపోటుతో మరణిస్తున్నారని తమ ఆవేదనను వ్యక్తం చేసారు. తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్షలో పని చేస్తున్నటువంటి దాదాపు 20,000 మందికి ఇప్పటివరకు సెప్టెంబర్ నెల వేతనాలు రాకపోవడం విచారకరమని, తెలంగాణలో పెద్ద పండుగలైన బతుకమ్మ, విజయదశమికి సైతం వేతనాలందక పండుగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని, దీపావళికి ఐనా పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతనబోయిన రుద్రగిరి ప్రభుత్వాన్ని కోరారు. గత డిసెంబర్లో 28 రోజులపాటు సమ్మె చేసినా ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయోజనాలు చేకూరలేదని, అయినా ప్రజా పాలన ప్రభుత్వం మాకు న్యాయం చేస్తుందని మేము నమ్మేమని అన్నారు. సమ్మె కాలపు హామీలను అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించి, రిటర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగులకు ఎక్స్రేషియా చెల్లించడం తదితర డిమాండ్లను అమలు చేయాలని రుద్రగిరి ప్రభుత్వాన్ని కోరారు.


## పరారీలో ట్రాన్స్ ఫార్మర్ లోని కాపర్ తీగలను కొల్లగొట్టిన దొంగ



**సామాన్యుడి అస్త్రం వైరా** :2010 సంవత్సరంలో జూలూరుపాడు మండలంలోని పలు గ్రామాలలో రైతులు తమ వ్యవసాయ సాగు కొరకు ఏర్పాటు చేసుకున్నటువంటి విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ల లోని కాపర్ కాయిల్స్ తీగలను దొంగలు అపహరించుకు పోయినారని అప్పటి జూలూరుపాడు అసిస్టెంట్ ఇంజనీర్ కడియాల కృష్ణార్జునరావు ఫిర్యాదు పై,అప్పటి జూలూరుపాడు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయగా,తమ్మయ్య నాయుడు శ్రీరామ్,తండ్రి పేరు చంద్రశేఖర్,యాదవ,లారీ క్లీనర్,అశోక్ నగర్ కాలనీ, కొత్తగూడెం అను అతను కాపర్ కాయిల్స్ దొంగతనం చేసినాడని తెలిసినది.సదరు వ్యక్తిని జూలూరుపాడు పోలీస్ వారు రిమాండ్కు పంపడం జరిగినది. కొద్ది రోజులు జైలు జీవితం గడిపి ఆ తర్వాత బెయిల్ పై రిలీజ్ అయిన తమ్మయ్య నాయుడు శ్రీరామ్ కోర్టు నిబంధనల ప్రకారం కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. కోర్టు నిబంధనలను ఉల్లంఘించిన క్రమంలో తమ్మయ్య నాయుడు శ్రీరాంపై కొత్తగూడెం అదనపు కోర్టు సెక్షన్ 82,83 సి.ఆర్.పి.సి ప్రకారం నోటీసులు జారీ చేయడం జరిగింది. ఇతడి గురించి ఏదైనా సమాచారం తెలిస్తే జూలూరుపాడు పోలీస్ స్టేషన్, గారికి నేరుగా గాని, 8712682041 అనే నెంబర్ కి ఫోన్ చేసి గాని తెలియజేయాలని జూలూరుపాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాధావత్ రవి ఈ సందర్భంగా కోరారు.


## మహిళలు, యువతి యువకులు ఉచిత విద్యా శిక్షణకై దరఖాస్తులు చేసుకోండి

**డిజిఎం పర్సనల్ ఎస్ రమేష్**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** మణుగూరు ఏరియా పి వి కాలనీ నందు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు యువతి యువకులకు టైలరింగ్, కంప్యూటర్ డిటిపి, స్పోకెన్ ఇంగ్లీష్, క్లాత్/ జ్యూట్/బంజారా బ్యాగ్స్, ఫోటో షాప్, మల్టీ మీడియా కొర్సులలో ఉచిత శిక్షణ ఇచ్చుటకై యాజమాన్యం నిర్ణయించడమైనది. సింగరేణి యాజమాన్యం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా నందు మహిళలకు, నిరుద్యోగ యువతి యువకులకు అనుభవజ్ఞులైన అధ్యాపకుల ఆధ్వర్యంలో ప్రస్తుతం ఎంతో డిమాండ్ లో ఉన్న టైలరింగ్, కంప్యూటర్ డిటిపి, స్పోకెన్ ఇంగ్లీష్, క్లాత్/ జ్యూట్/బంజారా బ్యాగ్స్, ఫోటో షాప్, మల్టీ మీడియా కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయించడమైనది. శిక్షణ పూర్తి చేసి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ హైదరాబాద్ వారిచే సర్టిఫికెట్లు కూడా అందజేయబడుతాయి గతంలో సింగరేణి సేవ సమితి ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులు సొంతంగా యూనిట్లు పెట్టి తాము ఉపాధి పొందడమే కాక సాటి వారికి జీవనోపాధి కల్పించే స్థాయికి ఎదిగారు కాబట్టి ఆసక్తిగల సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి కుటుంబాల, మహిళలు, యువతి యువతులు, స్థానిక మరియు పరిసర ప్రాంత మహిళలు, యువతులు తమ పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులకు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జత చేసి 30.10.2025 లోపు, జిఎం కార్యలయం లోని పర్సనల్ డిపార్ట్మెంట్ విభాగంలో అందజేయడం ద్వారా ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవలసినదిగా డిజిఎం పర్సనల్ ఎస్ రమేష్ తెలియజేశారు.

## వృత్తి విద్యా శిక్షణ గురువుల దరఖాస్తులకు ఆహ్వానం



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా నందు ఈ క్రింద పేర్కొనబడిన కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వటానికి సింగరేణి యాజమాన్యం నిర్ణయించడమైనది. కోర్సుల వివరాలు:- సింగరేణి కుటుంబాల, స్థానిక మహిళల మరియు పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు: టైలరింగ్ కంప్యూటర్ డిటిపి స్పోకెన్ ఇంగ్లీష్ క్లాత్/ జ్యూట్/బంజారా బ్యాగ్స్ ఫోటో షాప్ మల్టీ మీడియా కోర్సులలో శిక్షణ. పైన పేర్కొన్న కోర్సుల నందు గౌరవ వేతనము పై శిక్షణ ఇచ్చుటకు తగిన అనుభవం, అర్హత, ఆసక్తి గల గురువులు పూర్తి వివరాలతో కూడిన తమ దరఖాస్తులను జిఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు ది: 20.10.2025 లోపు అందజేయవలసినదిగా డిజిఎం(పర్సనల్) అధికార ప్రతినిధి ఎస్. రమేష్ తెలియజేశారు

# బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలుచేయలని సిపిఐ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** బీసీ రిజర్వేషన్ 42% అమలు చేయాలని, దీనికి చట్టబద్ధత కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత నివేదికపై జాప్యం విడనాడాలని కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే వెంటనే బిల్లుకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేస్తూ సిపిఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు కార్యాలయం నుండి ప్రదర్శనగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, జై బీసీ జై జై బీసీ అంటూ నినాదాలు చేస్తూ అంబేద్కర్ సెంటర్ కు చేరుకొని అంబేద్కర్ కు పూలమాలవేసి నివాళులర్పించి అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీకుమారి మాట్లాడుతూ బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, రాష్ట్రంలో శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి, రాష్ట్ర గవర్నర్ కి పంపించి నెలలు గడుస్తున్న దీని పట్ల కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, బీసీలు 42 శాతం రిజర్వేషన్ వస్తే రాజ్యాధికారంలో భాగస్వామ్యం అవుతారని విద్యా ఉద్యోగం ఉపాధి రంగాల్లో అందరికీ అవకాశాలు దక్కుతాయని ప్రజలు ప్రభుత్వం కృతనిచ్చేయంతో ముందుకు వెళుతుందని, కావాలని కొందరు దురుద్దేశంతో కోర్టులకు వెళుతూ బీసీలను అనగ తొక్కుతూ రిజర్వేషన్ అడ్డుకోవాలని చూస్తున్నారని వారు ఆరోపించారు. ఏది ఏమైనా బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని, దీని కోసం రేపు 18 వ తారీకు బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపుకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు నిరసన కార్యక్రమం చేపడుతున్నామని, 18 వ తారీకు జరుగు బందు కు సిపిఐ పార్టీ పాల్గొంటుందని, దీనికి పెద్ద ఎత్తున తరలిరావాలని వారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మణుగూరు పట్టణ మండల కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జక్కుల రాజబాబు, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, ఎడారి రమేష్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల భిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు బోలగాని సమ్మక్క, సుజాత, సిపిఐ సీనియర్ నాయకులు ఎస్కె సర్వర్, మంగి వీరయ్య, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, ఏఐటీయూసీ కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, నాయకులు నోముల రవి, ఆధరల రాములు, పులిగల రమేష్, మాజీ ఎంపీటీసీ పాయం లక్ష్మయ్య, కన్నెపోయిన ప్రసాద్, ఎస్డి ఉమర్, వెంకటేశ్వర్లు, బోసెట్టి సంపత్, కోళ్ల నరసింహారావు, చక్రపాణి, యాకూబ్, డొంక రాములు, రంగు ఆంజనేయులు బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ భవిష్యత్ ప్రణాళికలు

**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** బహుముఖ విస్తరణతోనే సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్ 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాలు సాధనపై మేథోమథనం సింగరేణి సుస్థిర భవిష్యత్‌కు విలువైన సూచనలు చేసిన విశ్రాంత ఉన్నతాధికారులు హాజరైన సంస్థ సీఎండీ, డైరెక్టర్లు సంస్థ చరిత్రలో తొలిసారిగా వినూత్న కార్యక్రమం కొత్తగూడెం హెడ్డాఫీస్, అక్టోబరు 15, 2025 సింగరేణి ఉజ్వల భవిష్యత్, రానున్న రోజుల్లో సంస్థ ఉన్నతికి తీసుకోవాల్సిన వ్యూహాత్మక కార్యక్రమాలపై ఇప్పటి వరకు యూనియన్లు, ఉద్యోగులు, అధికారుల నుంచి విలువైన సూచనలు స్వీకరించిన యాజమాన్యం.. ఇప్పుడు విశ్రాంత ఉన్నతాధికారులను కూడా ఇందులో భాగస్వాములను చేస్తూ మేథోమథన కార్యక్రమాన్ని నిర్వహించింది. సింగరేణి భవిష్యత్ ప్రణాళికల్లో అనుభవజ్ఞులైన విశ్రాంత ఉన్నతాధికారుల సూచనలను స్వీకరిస్తూ మేథోమథన కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే తొలిసారి. సింగరేణి సంస్థ భవిష్యత్తులో వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 100 మిలియన్ టన్నుల దిశగా పయనించటానికి భవిష్యత్ ప్రణాళికపై చర్యలను తీసుకోవటానికి సంస్థ సిఎండి ఎన్.బలరామ్ ఆదేశాల ప్రకారం సిపిపి మరియు హెచ్ఆర్‌డి డిపార్ట్మెంట్ల ఆధ్వర్యం లో కార్పొరేట్ పరిధిలోని జనరల్ మేనేజర్ల తో సింగరేణి సంస్థ డైరెక్టర్లు మరియు పదవీవిరమణ పొందిన డైరెక్టర్ల చే కొత్తగూడెం ఇల్లందు క్లబ్ నందు ఈ రోజు తేదీ 15.10.2025 న జిఎం ( సిపిపి) ఏ.మనోహర్ అధ్యక్షతన ఒక్క రోజు మేథోమథన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సంస్థ ఛైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు రంగంలో ఉన్న పోటీని తట్టుకుని భవిష్యత్తులో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడానికి మరియు బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాకుండా సింగరేణి సంస్థ ని ఇతర రంగాలలోకి విస్తరించటానికి పదవీ విరమణ పొందిన డైరెక్టర్ల మరియు జనరల్ మేనేజర్ల అనుభవాలు మరియు సలహాలు ఎంతో ముఖ్యం అని కావున కంపనీ అభివృద్ధికి తమ అమూల్యమైన సలహాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ సింగరేణి సంస్థలో గల భూగర్భ, ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తి గురించి, థర్మల్ మరియు సౌర విధ్యుత్ ఉత్పత్తి మరియు సింగరేణి భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సింగరేణి సంస్థలో డైరక్టర్ మరియు జనరల్ మేనేజర్ల స్థాయిలో పని చేసి పదవీవిరమణ పొందిన మాజీ డైరక్టర్లు సింగరేణి సంస్థ భవిష్యత్తులో 100 మిలియన్ టన్నుల స్థిరమైనలక్ష్య సాధన కొరకు, బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించటానికి తీసుకొనవలసిన చర్యల గురించి మరియు సంస్థ మనుగడకు బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాకుండా ఇతర రంగాలలో కూడా అడుగుపెట్టవలసిన ఆవశ్యకత గురించి డైరక్టర్లకు, అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమానికి



సంస్థ డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పిపి) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(పా) గౌతమ్ పోట్రు, డైరక్టర్(ఈఎం) ఎం.తిరుమల రావు, అడ్వైసర్ మినిస్ట్రీ ఆఫ్ కోల్ బి.వీరా రెడ్డి, రిటైర్డ్ డైరక్టర్లు డి.ఎల్.ఆర్.ప్రసాద్, బి.రమేష్ కుమార్, ఏ.మనోహర్ రావు, ఏ.భాస్కర్ రావు, వి.బాల కోటి రెడ్డి, రిటైర్డ్ జనరల్ మేనేజర్లు బి.సికే రెడ్డి, కే.గురవయ్య, కే.వి.సీతారామ రావు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, కార్పొరేట్ పరిధిలోని అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, సిపిపి మరియు హెచ్ఆర్‌డి డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# 102 అమ్మఒడి డ్రైవర్ల దుస్థితి రోజురోజుకు అధ్వానంగా మారుతుంది

వచ్చేది చిన్న జీతం అయినా కొండంత ఆశగా ఎప్పుడొస్తదని ఎదురుచూపు

చాలీచాలని జీతాలతో భార్య పిల్లలను పోషించుకునేది ఎలా

ప్రభుత్వాలు మారిన మా బతుకులు మారేది ఎప్పుడో



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** రాష్ట్రంలోని 102 అమ్మఒడి,అంబులెన్స్ డ్రైవర్లు పరిస్థితి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతీ నెల చిన్న జీతం వస్తున్నా, అది కూడా సరైన సమయంలో రాకపోవడంతో కుటుంబాలను పోషించడంలో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నామని వారు వాపోతున్నారు. "ప్రతీ రోజు గర్భిణీ స్త్రీలను వాళ్ళ గ్రామ ఇంటి దగ్గర నుండి హాస్పిటల్ కి సురక్షితంగా తీసుకురావడం ఆసుపత్రిలో వారికి వైద్య పరీక్షలు అయిపోయిన వెంటనే తిరిగి 102 వాహనంలో ఇంటిదగ్గర దింపడమే కాకుండా ఆసుపత్రిలో డెలివరీ అయిన పేషంట్లను సురక్షితంగా ఇంటిదగ్గర దింపడం కూడా ప్రతిరోజు జరుగుతుంది.. గత ఏడు సంవత్సరాలుగా ఈఎమ్ఆర్ఐ గ్రీన్ హెల్త్ సంస్థలో పనిచేస్తున్న ఎలాంటి కుటుంబ భద్రత మరియు తగిన జీతాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ఏం చేయాలో అర్థం కాని వ్యవస్థలో ఉన్నామని బాధని దిగమింగుతున్నాము, ప్రాణాలను పణంగా పెట్టి పని చేస్తున్నాం. కానీ మా కష్టానికి సరైన విలువ దక్కడం లేదు," అని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దాదాపుగా ప్రతినెల ఒక్కొక్క,102 వాహనం గర్భిణీ స్త్రీలను మరియు డెలివరీ అయిన పేషంట్లను,350, నుండి 400 వరకు మహిళలకు సేవలం దిస్తున్నాము,,.. ఇదే కాకుండా ఐ రిస్క్ కేసులను కూడా, 102 వాహనంలో తీసుకురావడం తీసుకు వెళ్ళడం జరుగుతుంది. మేము ఎవరికీ ఎదురు మాట్లాడిన వారు డ్యూటీ నుండి తీసివేస్తారని భయంతో కేసులు గర్భిణీ స్త్రీలే కాకుండా కేసులను కూడా తీసుకురావడం మేము ఆరోగ్యా భయంతో డ్యూటీ నిర్వహణ చేపడుతున్నాం, "ప్రభుత్వాలు మారినా మా పరిస్థితులు మాత్రం మారలేదు," అని వారు తెలిపారు. తమ సమస్యలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాకు తగిన న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర 102 అమ్మఒడి డ్రైవర్లము కోరుతున్నాము..

# సామాజిక న్యాయం గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్కు లేదు.



**సామాన్యుడి అస్త్రం పెగడపెల్లి:** సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని సామాజిక న్యాయమే ధ్యేయంగా రాష్ట్రంలో 42% బీసీ రిజర్వేషన్ల అమలు కోసం కట్టుబడి ఉందని తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో 56% ఉన్న బీసీలకు రెండు మంత్రి పదవులు ఇచ్చి చేతులు దులుపుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా ఇంకో ఆరు మంత్రి పదవులు ఇవ్వాలని సగానికి ఉన్న బీసీలను ముఖ్యమంత్రి చేయాలని డిమాండ్ చేశారు.చట్ట సభల్లో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ ఉన్నప్పుడు 65 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయలేదని సామాజిక న్యాయం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. స్వాతంత్రం పేరుతో దేశాన్ని మూడు ముక్కలు చేసి సామాజిక న్యాయం పేరుతో కేవలం ముస్లిం వర్గానికి మేలు చేసే విధంగా పరిపాలన కొనసాగించి దేశాన్ని సర్వనాశనం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని అని అన్నారు. ఒకే దేశంలో ఉండే ప్రజలకు ఒకే చట్టం ఒకే జెండా ఉండాలి కానీ భారతదేశంలో అంతర్భాగమైన జమ్మూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ విధించి రెండు చట్టాలు రెండు జెండాలు చేసిందని ముస్లింల ఆస్తులకు వక్ఫ్ బోర్డు ఉన్నప్పుడు హిందూ దేవాలయాల ఆస్తులకు హిందూ బోర్డులు ఎందుకు లేవని హిందూ ఆలయాల ఆస్తుల మీద ప్రభుత్వ యాజమాయిషి చెలాయించడానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నప్పుడు దీని పరిధిలోకి మసీదులను చర్చిలను ఎందుకు తీసుకురాలేదని అన్నారు. ఇందిరాగాంధీ హయాంలో 1975లో ఎమర్జెన్సీ విధించి 83 లక్షల హిందువులకు మాత్రమే బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించి మిగతా మతాల వారికి ఎందుకు చేయించలేదని ఒక వర్గం మెప్పుకోసం మైనార్టీ కమిషన్ ఏర్పడింది తప్ప ఈ దేశంలో మైనార్టీలుగా ఉన్న బౌద్ధులు సిక్కులు జైనులు పారశీకులను ఎందుకు మైనార్టీలుగా గుర్తించి స్థానం కల్పించలేదో సమాధానం చెప్పాలని సామాజిక న్యాయం అంటే ఇదేనా అని ప్రశ్నించారు.ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య కార్యదర్శి కడారి జనార్దన్ దళిత మోర్చా మండల అధ్యక్షుడు తడగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## గాలికుంటు వ్యాధి నివారణకు టీ కాలు



**సామాన్యుడి అస్త్రంపెగడపల్లి:** మండల కేంద్రంలో పశు వైద్యాధికారి హేమలత తో కలిసి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అనంతరం చైర్మన్ మాట్లాడుతూ నేటి నుండి నవంబర్ 14 వరకు అన్ని గ్రామాలలో పశువులకు గాలికుంటు రాకుండా సంబంధిత డాక్టర్ వారి సిబ్బందితో కలిసి టీకాలు వేస్తారని అన్నారు ఇట్టి అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు చాట్ల విజయభాస్కర్ చాట్ల ప్రశాంత్ ఐలేని వంశీధర్ రావు మల్యాల ఎల్లయ్య పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర బంద్ ని విజయవంతం చేద్దాం



**సామాన్యుడి అస్త్రం పెద్దపలి:** జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్ తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు చెందిన రిజర్వేషన్ల ను అడ్డుకున్నందుకు నిరసన గా బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో ఈనెల 18వ తేదీ న రాష్ట్రవ్యాప్త బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని జాతీయ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి జంగ మహేందర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బందును అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాలు వ్యాపార వాణిజ్య సంస్థలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్ విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జీవో 9 జారీ చేసినప్పటికీ అట్టి జీవో పై హైకోర్టు స్టే విధించడం అత్యంత బాధాకరమని ఇది రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ లో ఉన్న బడుగు బలహీన వర్గాలకు నోటి కాడి ముద్ద లాగేసినట్టు భావావించాల్సిన పరిస్థితి ఉత్పన్నమైనదని ఆయన అన్నారు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యాక ఎన్నికల్లో కోర్టు జోక్యం చేసుకోవడం సబబు కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు ధర్మసానం పై బీసీలందరికీ అపారమైన నమ్మకం ఉందని ఆయన అన్నారు బీసీలు అందరు కలిసి రోడ్ల పైకి వచ్చి తమ నిరసనలు తెలిపే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు దేశంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో కూడా అత్యధిక జనాభా కలిగిన మనము మన వాటా ఏందో ఎంతో తెలుసాల్సిన అవసరం ఉందని బీసీ సంఘాలు అన్ని ఈ రోజు ఏకాదటి పై వచ్చి బంద్ కి పిలుపునిచ్చారు అని కావున మనమందరం కలిసి విజయవంతం చేసుకోవలని ఈ సందర్భంగా ఆయన కోరారు

## గుంతల మయంగా మారిన విఠల్ నగర్ రోడ్డు

– రాత్రి సమయం లో తరచు ప్రమాదాలు



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** గోదావరిఖని విఠల్ నగర్ సెక్టార్ 2 పార్క్ వెనకాల ఉన్న రోడ్డు పూర్తిగా గుంతల మాయం గా మారింది నిత్యం వందలాది వాహనాలు వెళ్తూ ఉంటాయి స్కూల్ పిల్లలు సింగరేణి కార్మికులు రోజు ఇదే మార్గం గుండా వెళ్తుంటారు సింగరేణి అధికారులు మున్సిపల్ అధికారులు తాత్కాలిగా మరమ్మత్తులు కూడ లేకుండా పోయింది కనీసం పరిశీలన కూడా లేదు రాత్రి సమయంలో చాలా ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ కూడా అధికారుల పరిశీలన కరువయ్యింది కనీసం డివిజన్ లో అధికార పార్టీ నాయకులు కూడా పరిసర ప్రాంతాల్లో రోడ్డు సమస్య మీద పట్టింపు లేదు

## ఎన్టిపిసి అధికారులతో అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశం



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ జ్యోతి భవన్ లో ఎన్టిపిసి అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గంలోని ఎన్టీపీసీ పరిసర ప్రాంతాల్లో రోడ్లు డ్రైనేజీలు వీధిలైట్లు ఇతర అభివృద్ధి పనులు పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు అధికారులు చేపట్టిన పనులు వివరాలు సవివరంగా తెలుసుకొని పెండింగ్లో ఉన్న పనులను తరగతుల పూర్తి చేయాలని సూచించారు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు సమర్థవంతంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి సీనియర్ అధికారులు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు

# టైక్వాండోలో తలార్సింగ్,పిఎంసి విద్యార్థుల అద్భుత ప్రతిభ





**లెజెండ్ సుమన్ తల్వార్ చేతుల మీదుగా సర్టిఫికేట్లు స్వీకరించిన గిరిజన విద్యార్థులు తలార్సింగి పాఠశాల గర్వకారణం–ప్రధాన ఉపాధ్యాయులు తామరి, నాగేశ్వరరావు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ పరిధిలోని తలార్సింగి పిఎంసి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడా రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ మరోసారి పాఠశాల గౌరవాన్ని పెంచారు. ఇటీవల నిర్వహించిన టైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీలలో పలు విభాగాలలో పతకాలు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో ఘనంగా సర్టిఫికేట్ ప్రదాన కార్యక్రమం నిర్వహించ బడింది. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న టైక్వాండో లెజెండ్, ప్రసిద్ధ సినీ నటుడు మరియు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత సుమన్ తల్వార్ విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేశారు. లెజెండ్ సుమన్ తల్వార్ ప్రేరణాత్మక సందేశం ఈ సందర్భంగా మాట్లాడిన సుమన్ తల్వార్ "గిరిజన ప్రాంతాల పిల్లల్లో ఉన్న పట్టుదల, క్రమశిక్షణ, నిబద్ధత అద్భుతమైనవి. క్రీడలు మనిషిని మానసికంగా, శారీరకంగా బలంగా చేస్తాయి. మీలో ఉన్న శక్తిని గుర్తించి నిరంతరం కృషి చేస్తే, జాతీయ స్థాయిలోనూ మెరుస్తారు," అని విద్యార్థులను ఉత్సాహపరిచారు. అలాగే ఆయన తమ బాల్యం నుంచి క్రీడల పట్ల ఉన్న ఆసక్తి, టైక్వాండోలో చేసిన సాధన గురించి పంచుకున్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, అంకితభావంతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు తామరి, నాగేశ్వరరావు మాట్లాడుతూ, "మా విద్యార్థులు ప్రతి రంగంలోనూ ప్రతిభ చూపించడం పాఠశాల బృందానికి గర్వకారణం. టైక్వాండో వంటి క్రమశిక్షణా క్రీడల ద్వారా పిల్లలు మానసిక ధైర్యం, శరీర శక్తి, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి పరచుకుంటారు. భవిష్యత్తులో వీరంతా జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మెరుస్తారనే నమ్మకం మాకు ఉంది," అన్నారు. కార్యక్రమంలో పాఠశాల శిక్షకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొని విజయవంతమైన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు తమ విజయాన్ని పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారం ఫలితమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుమన్ తల్వార్ టైక్వాండో ప్రదర్శనలను వీక్షించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

# బధిరులకు సైన్ లాంగ్వేజ్ ద్వారా నైపుణ్యం

**జాయింట్ కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ**



**సామాన్యుడి అస్త్రం :** పాడేరు విభిన్న సామర్థ్యాలు కలిగిన వ్యక్తులను, ముఖ్యంగా వినికిడి లోపం ఉన్న వారిని, నైపుణ్యం కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దడం ఎంతైనా అవసరమని జాయింట్ కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ అన్నారు. సమాజంలో బధిరుల కోసం ప్రత్యేకమైన సైన్ లాంగ్వేజ్ ఉంటుందని, వారిని పూర్తి నైపుణ్యం కలిగిన వ్యక్తులుగా తయారు చేయవచ్చని బుధవారం స్థానిక కాఫీ క్లబ్ లో నిర్వహించిన జాతీయ ప్రపంచ సంకేతిక దినోత్సవ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ ముఖ్య అతిధికా పాల్గొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ సైన్ లాంగ్వేజ్ అనేది ఒక నాట్యం లాంటిదని వివరించారు. పూర్వకాలంలో భరతనాట్యంలో మాటలు లేకుండా, కేవలం ముఖ కవళికలు, చేతుల సంజ్ఞల ద్వారానే మహాభారతం, రామాయణం వంటి కథాంశాలను చెప్పేవారని ఉదహరించారు. సైన్ లాంగ్వేజ్‌కు యూనిఫామ్ లాంగ్వేజ్ ఉందని, ఇది ఒక ఆర్టిస్టిక్ టాలెంట్ అని, ఆసక్తి ఉన్నవారు దీనిని నేర్చుకోవచ్చన్నారు. సినీ రంగంలో వినికిడి, మాట లోపం ఉన్న నటి అభినయను ఉదాహరణగా పేర్కొన్నారు. ఆమె 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' వంటి సినిమాల్లో అద్భుతంగా నటించారని తెలిపారు. ఆర్టిస్టిక్ ఫీల్డ్‌లో ఆసక్తి ఉన్నవారికి కాంటాక్ట్‌లు ఏర్పాటు చేయడానికి తాము బాధ్యత తీసుకుంటామని వక్త హామీ ఇచ్చారు. ఉపాధి అవకాశాల గురించి మాట్లాడుతూ, కొన్ని ప్రముఖ సంస్థలైన కేఎఫ్‌సీలు, మెక్‌డొనాల్డ్స్ వంటివి కంప్లీట్‌గా సైన్ లాంగ్వేజ్ బేస్డ్‌గా డెలివరీలు, ఆర్డర్స్ తీసుకుంటున్నాయని తెలిపారు. ఈ తరహా విధానాన్ని ఐటీడీఏ ప్రాంతంలో కూడా ఏర్పాటు చేసేందుకు ఆసక్తి ఉంటే, సైన్ లాంగ్వేజ్ ఆధారంగా ఆర్డర్లు ఇవ్వడం, తీసుకోవడం వంటి కార్యకలాపాలను నిర్వహించవచ్చన్నారు. ఇంట్లో ఉన్న బధిరులకు ఈ సైన్ లాంగ్వేజ్ నేర్పిస్తే, వారు తమ భావాలను వ్యక్తపరచడానికి వీలవుతుందని, కాబట్టి అందరూ దీనిని నేర్పించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిధులు బధిరుల కోసం ప్రత్యేకమైన సైన్ లాంగ్వేజ్ (చిహ్నాలతో ఉన్న) గోడ ప్రతిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సాహిత్, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి, విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచలకులు కవిత, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ప్రధాని మోదీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్న ప్రాజెక్టులు ఇవే

**రేపు కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన**

**వివరాలు వెల్లడించిన పీఎంవో**




**సామాన్యుడి అస్త్రం ఎ.టీ.ఆర్ :** రూ.13,430 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్న ప్రధాని మోదీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పలు అభివృద్ధి కానుకలు అందించనున్నారు. రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక, రహదారి, రైల్వే రంగాల అభివృద్ధికి ఊతమిచ్చే పలు ప్రాజెక్టులకు ప్రధానమంత్రి రేపు (అక్టోబర్ 16న) శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి పర్యటన వివరాలను పీఎంవో అధికారికంగా ప్రకటించింది. రూ.13,430 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు కర్నూలు జిల్లా పర్యటనలో ప్రధానమంత్రి మోదీ సుమారు రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల ప్రాజెక్టులు ఉండగా, ఇవి రాష్ట్రాభివృద్ధికి కీలక మలుపుగా నిలుస్తాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. కర్నూలు3 పూలింగ్ స్టేషన్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ – రూ.2,880 కోట్లు కర్నూలు జిల్లా అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, రూ.2,880 కోట్ల వ్యయంతో కర్నూలు3 పూలింగ్ స్టేషన్ అనుసంధాన ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ నిర్మాణానికి ప్రధానమంత్రి మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు రాయలసీమలో విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని పెంచుతుంది.పారిశ్రామిక కారిడార్లు – రూ.4,920 కోట్లు ప్రధానమంత్రి మోదీ ఓర్వకల్, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి పనులకు, అలాగే పాపాఘ్ని నదిపై వంతెనకు, ఎస్. గుండ్లపల్లినిగిరి బైపాస్ రహదారికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులను మరియు సంయుక్తంగా అమలు చేస్తాయి. ఈ రెండు కారిడార్లు పూర్తయితే సుమారు రూ.21,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించనున్నాయి. అంతేకాకుండా లక్ష మందికి పైగా ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉంది. రాయలసీమ పారిశ్రామిక వృద్ధికి ఇది కీలక దశగా నిలుస్తుంది. రోడ్ల అభివృద్ధి ప్రాజెక్టులు సబ్బవరం – షీలానగర్ గ్రీన్ ఫీల్డ్ రహదారి: రూ.960 కోట్ల వ్యయంతో నిర్మాణం ప్రారంభం. పీలేరు – కాలూరు నాలుగు లేన్ల విస్తరణ: రూ.1,140 కోట్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన. గుడివాడ – నుజెళ్ల రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి కూడా శ్రీకారం. రైల్వే ప్రాజెక్టులు, రోడ్డు ప్రారంభోత్సవాలు కొత్తవలస – విజయనగరం నాలుగో లేన్ రహదారి (రూ.1,200 కోట్లు) ప్రారంభోత్సవం. పేందుర్తి – సింహాచలం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ప్రారంభం. కొత్తవలస – బొద్దవార, శిమిలిగుడగోరాపూర్ రైల్వే సెక్షన్లు జాతికి అంకితం. గెయిల్ గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం. శివాజీ స్ఫూర్తి కేంద్ర సందర్శన పర్యటనలో భాగంగా, ప్రధానమంత్రి మోదీ మొదటగా శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించి, ఆ తర్వాత కర్నూలులో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు.

## కళాశాల మైదానంలో అథ్లెటిక్స్ స్టేడియం ను నిర్మించరాదు

**అఖిలపక్ష విద్యార్థి సంఘ నాయకుల ( జేఏసీ)**




**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలో గల ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అథ్లెటిక్స్ మినీ స్టేడియం నిర్మించాలని ఈరోజు కలెక్టర్ ఆదేశాలు కళాశాల ప్రిన్సిపల్ కు పంపడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వెంటనే కళాశాలకు వెళ్లి కళాశాల ప్రిన్సిపాల్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది తదనంతరం మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం ఏదైతే ఉందో 20 ఎకరాలకు గాను ఈరోజు అది కాస్త 8 ఎకరాలకు రావడం జరిగింది దానిపైన పలుమార్లు జమ్మికుంటలో గాని కరీంనగర్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే వైనం లేదు కావున ఈ యొక్క అథ్లెటిక్స్ మినీ స్టేడియం వస్తే కనుక కళాశాలకు రోజు వాకింగ్ కానీ పరిసర ప్రాంతంలో పిల్లలు గానీ ఆడుకోవడానికి వచ్చే వారి స్వేచ్ఛకు భంగం కల్పించినట్లు అవుతుందని తెలియజేయడం జరిగింది. కావున ఏదైనా అభివృద్ధి చేయాలనుకుంటే కళాశాలకు సంబంధించి అభివృద్ధి చేసిన దానికి మేము అంగీకరిస్తాము అలాగే ఈ యొక్క అథ్లెటిక్స్ మినీ స్టేడియాన్ని నిర్మించాలనుకుంటే ముందుగా కబ్జాకు గురైనటువంటి ఇళ్లను కూల్చేసి కళాశాల స్థలాన్ని కళాశాలకు అప్పజెప్పిన తరువాత ఈ యొక్క స్టేడియం గురించి చర్చిద్దాం అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో గట్టు సాయిరాం, అమ్మ వెంకటేష్ యాదవ్, సజ్జద్, మాదారం రత్నాకర్, సుధీర్, రాజేష్, విష్ణు, నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

## బైకును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు రిటైర్డ్ ఉద్యోగికి తీవ్ర గాయాలు



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** హుజురాబాద్ పట్టణంలోని పరకాల క్రాస్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి బండారి కొమురయ్య తన బైక్‌పై ప్రయాణిస్తుండగా, వరంగల్ నుంచి హుజురాబాద్ వైపుకు వస్తున్న వేములవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొట్టింది. ఆ ఢీతో బైక్ బస్సు వెనుక టైర్ల కిందపడిపోగా, కొమురయ్య బస్సు రెండు టైర్ల మధ్య ఖాళీ భాగంలో ఇరుక్కుపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి బాధితుడిని బయటకు తీసి, 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అనంతరం ఆయనను హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంలో కొమురయ్య తలకు, కాలికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

## కోనసీమలో దారుణం ఇద్దరు పిల్లలను చంపి తండ్రి ఉరేసుకుని ఆత్మహత్య

**సామాన్యుడి అస్త్రం కోనసీమ:** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి శివారులోని చిలకపాడు గ్రామంలో బుధవారం రాత్రి హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా సెలూన్ షాప్ నిర్వహిస్తున్న పావులూరి కామరాజు అలియాస్ చంటి (36) తన ఇద్దరు చిన్నారులను విషం తాగించి, అనంతరం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల ప్రకారం ,చంటి భార్య నాగదేవి ఐదేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకుంది. ఆ ఘటనపై అప్పటినుంచి కోర్టులో కేసు నడుస్తూ ఉండగా, ఇటీవలే రాజీ కుదిరిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఏమైందో తెలియదు కానీ, బుధవారం రాత్రి అయిదవ తరగతి చదువుతున్న కుమారుడు అభిరామ్ (11), ఒకటవ తరగతి చదువుతున్న త్రినాథ్ గౌతమ్ (8) లకు పురుగుమందు తాగించి, అనంతరం ఫ్యాన్‌కు ఉరివేసుకుని చంటి ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించి చంటి ఓ వీడియో రికార్డు చేసినట్లు సమాచారం. విషయం తెలిసిన వెంటనే రావులపాలెం రూరల్ సీఐ సి.హెచ్. విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జి. నరేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కేసీఆర్‌పై పోరుబాట!



**హైదరాబాద్:** జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నాడు యాత్రపై మీడియాతో కవిత మీట్లాడుతూ.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు.

### అది కరెక్ట్ కాదు...

కేసీఆర్ ఫోటో లేకుండానే యాత్ర చేస్తామన్నారు కవిత. కేసీఆర్ లేకుండా తెలంగాణ రాలేదని.. అయితే కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే నైతికంగా కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు. 'నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా' అని అన్నారు కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.

### కుట్రతో బయటకు పంపారు...

జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత పార్టీతో జాగృతి అనుసంధానంగా పని చేసిందని వివరించారు. తన సస్పెన్షన్‌కు కారణాలను విశ్లేషించుకున్నానని తెలిపారు. పేగులు తెగేదాక తెలంగాణ కోసం కోట్లాడానని అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని.. సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామని వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. ఏదో తప్పు మాట్లాడినట్టు చూపించి కుట్ర చేసి బయటకి పంపారని మండిపడ్డారు.

### ప్రభుత్వంపై విమర్శలు..

ఈ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్న రంగం లేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నాయన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారాన్ని పక్కన పెట్టి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా తేలేకపోతున్నారని విమర్శించారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఫలితాలు ఇప్పుడు అందడం లేదని కవిత వ్యాఖ్యలు చేశారు.

### రాజీనామాపై...

'పార్టీ వద్దనుకున్నాక పదవి ఎందుకు. చాలా క్లారిటీతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. రాజీనామా చేసిన తర్వాత కూడా ఆమోదించడం లేదు. రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ రాజకీయం ఏంటో? పార్టీ పెట్టాలో లేదో ఇప్పటికీ క్లారిటీ లేదు. ప్రజలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటాను. ప్రజలే గురువులు. కాబట్టి ఏం చేయాలో వారినే అడుగుతా. కేసీఆర్‌కు మచ్చ రాకుండా ఉండాలనే ప్రయత్నం చేశాను. కానీ నన్ను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దారులు వేసినప్పుడు ధైర్యం ఉండాలి. బనకచర్ల, గోదావరి జలాలు లాంటి అన్ని అంశాలను మాట్లాడుతాం. యూరియా నుండి బస్సుల దాకా అన్ని రంగాల్లో సమస్యలు ఉన్నాయి. జూబ్లీహిల్స్ చిన్న విషయం. ఉపఎన్నికతో జాగృతికి సంబంధం లేదు' అని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

### యాత్ర పోస్టర్ విడుదల

జాగృతి జనం బాట పోస్టర్‌ను కవిత విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. అంతేకాకుండా కేసీఆర్ ఫోటో తీసేయడానికి కారణాలు కూడా కవిత మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు.

# 18న బీసీ సంఘాల బంద్‌కు బీఆర్ఎస్ మద్దతు

-మొదటిపేజీ తరువాయి

అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యతో సమావేశమైన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.



పూటకో మాటతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2004లో ఆర్ కృష్ణయ్యను తీసుకొని ప్రధానమంత్రి దగ్గరకి వెళ్లి కేసీఆర్ మూడు విషయాలు చెప్పారు. ఒకటి దేశంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ పెట్టాలి, రెండు జనాభాకి అనుగుణంగా రాష్ట్రాలకు రిజర్వేషన్లు పెంచుకునే వెసులుబాటు కల్పించాలి, మూడు చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు కావాలని కేసీఆర్ అడిగారు. భారత దేశ స్థాయిలో ఈ మూడు అంశాల మీద మాట్లాడిన మొట్టమొదటి నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లపైన మా పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా మా పార్టీ చెప్పింది. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించింది. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రిజర్వేషన్లు పెడతామని శాసనసభలో చెప్పినప్పుడు మేము ఆ పార్టీ తరఫున మద్దతు ఇచ్చాము. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు మంచిది కాదు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల పైన ఐదు రకాలుగా మాట్లాడుతోంది. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరఫున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెప్పారు. ఇన్ని రకాలుగా మాటలు మార్చిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని మేము తప్పకుండా ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

బీసీ రిజర్వేషన్లకు మా పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇచ్చింది. తప్పులు చేసిన కాంగ్రెస్ పార్టీని కచ్చితంగా మా పార్టీ తరఫున నిలదీస్తూనే ఉంటాము. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీసీ సంఘాల ప్రతి ప్రయత్నాన్ని మా పార్టీ తరఫున సపోర్ట్ చేస్తాము. బీసీ రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటాము. బీసీ డిక్లరేషన్లు ఇస్తామని చెప్పిన లక్ష కోట్ల బడ్జెట్ నుంచి మొదలుకొని బీసీ సబ్‌ప్లాన్ వంటి హామీలపైన నిలదీస్తూనే ఉంటాము. కాంగ్రెస్ తెచ్చిన 42 శాతం రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థల కోసం తీసుకువచ్చారు కానీ, విద్య, ఉపాధికి సంబంధించిన రిజర్వేషన్ల వాటా మిగిలిన అన్ని రంగాల్లో రావాల్సిన అవసరం ఉన్నది. కాంట్రాక్టులనుంచి మొదలుకొని అన్నింటికి సంబంధించిన వాటిలో 42 శాతం వాటా రావాలి అని బీసీ సమాజం డిమాండ్ చేయాలి అని కేటీఆర్ సూచించారు.

కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్నటువంటి కార్యక్రమాల అమలుపైన మనం నిలదీయాల్సిన అవసరం ఉన్నది. బీసీ సంఘాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటి పైన నిలదీయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విద్య, ఉపాధి వంటి 42 శాతం రిజర్వేషన్ అన్ని రంగాల్లో గనక ఇస్తే లక్షల మంది బీసీ బిడ్డలకు లాభం జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ల అంశంలో చిత్తశుద్ధి లేని శివపూజలాంటివి. రేవంత్ రెడ్డికి బీసీల అంశంలో ఎలాంటి చిత్తశుద్ధి లేదు. రాహుల్ గాంధీ, మోడీ ఇద్దరూ కలిసి ఒక్క మాట అంటే ఒక్క నిమిషంలో బీసీ రిజర్వేషన్ల అంశం తేలిపోతుంది. ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుంది.


పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా అనుకూలంగా పాస్ అవుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

బీజేపీ నేతలు బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దగ్గరికి తీసుకెళ్తే మేము వచ్చి మద్దతు ప్రకటిస్తాము.

ప్రధానమంత్రి స్వయంగా ఓబీసీ కాబట్టి, ఆయనకి బీసీ రిజర్వేషన్ల పైన చిత్తశుద్ధి ఉంటే మంచిది. పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా మా నలుగురు రాజ్యసభ ఎంపీలు ఓటు వేసేది మొదట బీఆర్ఎస్ పార్టీయే. తెలంగాణ ఉద్యమం మాదిరే, సమస్యను ఢిల్లీ దాకా తీసుకువెళ్లి తెలంగాణ సాధించుకున్నట్లుగానే బీసీ రిజర్వేషన్లను సాధించుకుందాం. 18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు మా పార్టీ మద్దతు ఇస్తుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# గ్రేడ్ మీా ఏఐ సాఫ్ట్ వేర్‌తో పేపర్ కరెక్షన్

**హైదరాబాద్ :** పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ఎగ్జామ్ పేపర్ లు దిద్దడం టీచర్ లకు ఒక పరీక్ష లాగా ఉంటుంది. కానీ ఇప్పుడు ఉపాధ్యాయులతో అవసరం లేదు. అత్యాధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఎగ్జామ్ పేపర్లను కూడా ఏఐ దిద్దుతుంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా హైదరాబాద్ శివరాంపల్లిలోని గాయత్రి హైస్కూల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఏఐ టెక్నాలజీతో ఎగ్జామ్ పేపర్లను దిద్దుతున్నారు. పాఠశాలల్లో విద్యార్థులు రాసే పరీక్ష పత్రాలను ఇక మీదట ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) సహకారంతో దిద్దే సాఫ్ట్‌వేర్ ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చింది. పాఠశాలల్లో పరీక్ష పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులకు తలనొప్పిగా ఉండేది. ఎక్కువ సమయం పరీక్షా పేపర్లను దిద్దడానికే కేటాయించాల్సి వస్తుంది. నెల పరీక్షలు మొదలుకొని క్వార్టర్లకీ, హాఫ్ ఇయర్లీ, వార్షిక పరీక్షలకు విద్యార్థులు రాసిన పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం మార్కెట్లోకి అత్యాధునిక టెక్నాలజీ అందుబాటు లోకి వచ్చింది. దీంతో ఉపాధ్యాయుల పనిభారం కూడా తగ్గుతోందంటున్నా పాఠశాల నిర్వాహకులు. ఇందుకోసం లిలిలి.ణతీజీటవఎవ.జీతి.ఇనీఎ అనే టెక్నాలజీని రూపొందించారు. దీని ద్వారా తరగతిలో ఉండే 50 మంది విద్యార్థుల పరీక్ష పత్రాలను రెండు నుంచి ఐదు నిమిషాలలోపు దిద్ది మార్కులు ఇచ్చే విధంగా 'గ్రేడ్ మీా ఏఐ' సాఫ్ట్‌వేర్ పనిచేస్తుంది. పరీక్ష పత్రాలను దిద్ది మార్కులు వేయడమే కాకుండా, ఎక్కడ తప్పు జరిగింది. ఎలా సరిదిద్దుకోవాలో కూడా ఈ సాఫ్ట్‌వేర్ సూచిస్తుంది. దీని ద్వారా ఉపాధ్యాయులకు విద్యార్థుల పరీక్ష పత్రాలను దిద్దడం ఈజీగా మారింది. శివరాంపల్లిలోని శ్రీగాయత్రి హైస్కూల్లో 'గ్రేడ్ మీా ఏఐ' ద్వారా పరీక్ష పత్రాలను దిద్దే కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టు గా ప్రారంభించారు. విద్యార్థులకు ఇచ్చిన పరీక్ష పత్రాన్ని ఫొటో తీసి అప్లోడ్ చేయాలి. తర్వాత విద్యార్థులు రాసిన జవాబు పత్రాన్ని ఫొటో తీసి అప్ లోడ్ చేస్తే ఒకటి నుంచి రెండు నిమిషాలలోపు జవాబు పత్రాన్ని కరెక్షన్ చేసి మార్కులు ఇస్తుంది. దాంతో పాటు ఎక్కడ పొరపాటు జరిగిం ది.. ఎలా సరిదిద్దుకోవాలో కూడా సూచిస్తుంది. ఈ విధానం చాలా బాగుందని శ్రీగాయత్రి హైస్కూల్ యాజమాన్యం అంటుంది. అమెరికాకు చెందిన ఉదయ్ మెహతా సారథ్యంలో అర్వాంచ్ అనే కంపెనీ పేరుతో 'గ్రేడ్ మీా ఏఐ' సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశారు. ఆ సాఫ్ట్‌వేర్ ద్వారా పరీక్ష పత్రాలను చాలా సులభంగా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో దిద్దవచ్చం టున్నారు. ప్రపంచ దేశాల్లో ఈ విధానం అందుబాటులో ఉంది. భారతదేశంలో కూడా 'గ్రేడ్ మీా ఏఐ'ను విస్తరిస్తున్నట్లు శ్రీగాయత్రి హైస్కూల్ ప్రతినిధులు తెలిపారు



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పంపిణీ...

**సామాన్యుడి అస్త్రం ఎన్టీఆర్ :** నందిగామ నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు "కొమ్మూరి శేషు" పుట్టినరోజు సందర్భంగా... జుజ్జూరు గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో.... "శేషు ఫ్రెండ్స్ సర్కిల్" ఆధ్వర్యం లో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది... పదవ తరగతి విద్యార్థులు కొమ్మూరి శేషు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు... ఈ కార్యక్రమంలో భాష , పూర్ణ, తరుణ్, గోపి, శ్రీను "శేషు ఫ్రెండ్స్ సర్కిల్" సభ్యులు పాల్గొన్నారు...



## బీజేపీ ఆఫీసులో ఉద్రిక్తత.. తన్నుకున్న నేతలు

-మొదటిపేజీ తరువాయి

జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అనుచరుడు ఫోటోలు దిగే సమయం లో గుజ్జ కృష్ణ ను హోదాను మరిచి పక్కకు తోసాడు.జూనియర్ అయ్యి ఉండి ఫోటోలకు ఎలా ముందుకి వెళ్తావు అంటూ ఒక్కరిపై ఒక్కరు అరుస్తూ పక్కకు తోయగా,వెంటనే స్పందించిన గుజ్జ కృష్ణ అనుచరుడు తోసిన వ్యక్తి పై దాడికి పాల్పడం తో పరిస్థితి ఉదృతంగా మారి ఒకరిపై ఒక్కరు చేయి చేసుని నానా భీబస్తం సృష్టించారు. వెంటనే స్పందదించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రా రావు జోక్యం తో గొడవ సద్దుమణిగింది. ఈ నెల 18 న బంద్ కు మద్దతు ఇవ్వాలని ఆర్ కృష్ణయ్య తో కలిసి బీసీ సంక్షేమ సంఘం నేతలు బిజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు.రామచంద్ర రావు, ఆర్ కృష్ణయ్య ముందే గొడవ అవ్వడం గమనార్హం

## రిజర్వేషన్లు తేలిన తర్వాతే ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

అని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికలకు వెళితే రిజర్వేషన్ల తంటా, కాదని వదిలేస్తే నిధుల కొరత. ఇవి రెండూ కాకుండా ముచ్చటా మూడో ఆప్షన్ బెస్ట్ అని భావించింది రేవంత్ సర్కార్. సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ వేయడం ద్వారా హైకోర్టు ఇచ్చిన స్టే ఎత్తివేయడంతోపాటు 42శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించే?ందుకు వ్యూహా?త్మకంగా ముందుకెళుతోంది.ఏం చేద్దాం.. సుప్రీం కో?ర్టులో మళ్లీ ఎదురుదెబ్బ తగలకుండా ఎలా ముందుకెళదామంటూ తాజాగా జూమ్ మీటింగ్ నిర్వహించారు సీఎం, మంత్రులు, పార్టీ ముఖ్యనేతలు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయా?ల్లో భాగంగా ఈరోజు పీసీసీ ఛీఫ్ తోపాటు ఇద్దరు మంత్రులు ఢిల్లీ వెళ్లారు. ఇప్పటికే అడ్వకేట్ జనరల్ తోపాటు న్యాయనిపుణులతో చర్చించిన తరువాత హైకోర్టు తీర్పుపై ఆగాల్సిన అవసరం లేదని భావించినట్లు సమాచారం. రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణలో సుప్రీం కోర్టుకు వెళ్లడం సరైన నిర్ణయమని న్యాయనిపుణులు ఇచ్చిన సలహాల ఆధారంగా స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఎస్సీ 15, ఎస్టీ 10 ,బీసీలకు 25 శాతం రిజర్వేషన్లు ఇస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈరోజు స్పెషల్ లీవ్ పిటీషన్ పై సుప్రీం కోర్టు ఎలా స్పందిస్తో చూసిన తరువాత , సుప్రీం తీర్పుపై ఈనెల 16వ తేదిన మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి, తదుపరి కార్యచరణపై చర్చించాలని భావిస్తోంది. అన్ని కులాలకు కలపి 50శాతంకు మంచి రిజర్వే?షన్లు దాటరాదని అనేక కేసుల్లో ఇప్పటికే సుప్రీం కోర్టు తెలిపింది. అయితే బీసీలకు రిజర్వేషన్లు పెంచే క్రమంలో కమిషన్ ఏర్పాటు చేయడం, బీసీ లెక్కలు సర్వే ఆధా?రంగా తేల్చడం ఇక్కడి వరకూ పద్ధతి ఫాలో అయిన ప్రభుత్వం , మూడో చిక్కుముడి వద్దే ప్రస్తుతం ఆగిపోంది. అదే కొత్త రిజర్వేషన్ల మొత్తం ఏకంగా 67శాతానికి చేరుతున్నాయి. 50శాతం దాటకూడదని సుప్రీం చెప్పింది. ఈ చిక్కుముడి వీడేందుకు న్యాయసలహాలను తీసుకుని , తమ వాదనలు సుప్రీం సమర్ధించే లెక్కలతో ఈసారి పక్కాగా ముందుకెళుతోంది తెలంగాణ ప్రభుత్వం.ఇదిలా ఉంటే అధికార పార్టీ బీసీ నేతలల్లో మాత్రం స్థానిక ఎన్నికలకు వెళ్లామంటే అది బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే అనే పట్టుదల కనిపిస్తోంది. లేదంటే ఇంతా చేసి ఇతర పార్టీలకు విమర్శనాస్త్రాలు మనమే ఇచ్చినట్లవుతుందని భావిస్తున్నారు.రిజర్వేషన్లపై ప్రభుత్వం పాట్లు ఇలా ఉంటే, స్థానిక ఎన్నికలు ఆపాల్సిన పనిలేదని, 42శాతంలో బీసీలకు ఇప్పటికే ఉన్న 25శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తూ మిగతా 17శాతం జనరల్ కేటాయించి ఎన్నికలు నిర్విహించుకోవచ్చని హైకోర్టు తీర్పులో స్పష్టం చేసిన నేపధ్యంలో ఎన్నికల కమిషన్ ముందుకెళ్లే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే స్థానిక ఎన్నికల నిర్వహణ ఆలస్యం జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఇంకా మరిం సాగదీయడం సరికాదని భావించిన ఎన్నికల సంఘం హైకోర్టును సంప్రదించిన తరువాత ఎన్నికల ప్రక్రియ తిరిగి ప్రారంభించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కొత్త చిక్కు

-మొదటిపేజీ తరువాయి

చెల్లించనుందున బ్యాంకు అధికారులు ఖాతాలు ఉపయోగించడం లేదని, మరికొన్ని అప్పులు చెల్లించనుందున బ్యాంకు అధికారులు ఖాతాలను హోల్డ్?లో పెట్టడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. కాసిపేట మండలం బుగ్గగూడెం గ్రామానికి చెందిన పెద్దులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం స్లాబ్? వరకు పూర్తయింది. ప్రభుత్వం నుంచి వచ్చే మూడో బిల్లు రూ.2 లక్షల కోసం కార్యదర్శి, ఏఈ ఫొటో తీసి యాప్?లో నమోదు చేశారు. అయితే వారికి రూ.2 లక్షలు జమ కావాల్సి ఉండగా సాంకేతిక లోపంతో రూ.4 లక్షలు బ్యాంకు ఖాతాలో జమైనట్లు మొబైల్?కు సమాచారం వచ్చింది. దీంతో అధికారులు అప్రమత్తమై అకౌంట్?ను హోల్డ్?లో పెట్టి మిగతా నగదు ప్రభుత్వ ఖాతాలోకి జమ చేయించుకున్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. బుగ్గగూడెం గ్రామానికి చెందిన ఓ లబ్ధిదారురాలు ముత్యంపల్లి గ్రామీణ బ్యాంకులో అకౌంట్? కలిగి ఉన్నారు. ఇదే ఖాతాను ఇందిరమ్మ యాప్?లో నమోదు చేసి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఆ లబ్ధిదారు మహిళా సంఘంలో అప్పు చెల్లించలేదని ఖాతాను హోల్డ్?లో పెట్టారు. తీరా మీ ఖాతా సరిగాలేదని మొబైల్?కి సమాచారం వచ్చింది. దీంతో మళ్లీ బ్యాంకుకు వెళ్లి హోల్డ్? నుంచి తీయించారు. కాసిపేట మండలం కోమటిచేనుకు చెందిన ఓ లబ్ధిదారుడు బేస్?మెంట్? వరకు పనులను నెల రోజుల కిందట పూర్తి చేశారు. పనుల ప్రారంభానికి ముందు ముత్యంపల్లి గ్రామీణ బ్యాంకు ఖాతాను నమోదు చేశారు. ఆ అకౌంట్? ఈ కేవైసీ లేకపోవడంతో నగదు జమ కావడం లేదు. బ్యాంకు అధికారులను సంప్రదించగా వారు కేవైసీ కావడం లేదని, పోస్టాఫీసు ఖాతాకు ఈ కేవైసీ ఉందని చెప్పారు. కానీ ఆ ఖాతా నగదు పరిమితి తక్కువగా ఉందని చివరికి వేరే బ్యాంకులో ఖాతా తెరిచారు.

## కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్ సమీక్ష..
## ధాన్యం కొనుగోళ్లపై దిశా నిర్దేశం

**హైదరాబాద్:** సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ వానాకాలంలో రికార్డ్ స్థాయిలో 148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందని తెలిపారు. అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న రవాణా వసతిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైతులు ఎక్కడ కుడా నిరీక్షించకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

# వ్యూహకర్త వ్యూహం.. సొంతింట్లో క్లిక్ అవుతుందా?

అనేక పార్టీలకు ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరించిన ప్రశాంత్ కిశోర్ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. సర్వేలు, సూచనలు, తనదైన వ్యూహాలతో పలు పార్టీల విజయాల్లో కీలకంగా వ్యవహరించారు. ఇటీవల ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగిన ఆయన.. రాజకీయ పార్టీ ఏర్పాటు చేసి స్వరాష్ట్రం బిహార్‌లో పోటీకి సిద్ధమయ్యారు. పార్టీ విజయం కోసం వ్యక్తిగత పోటీకి దూరమయ్యారు. ఎన్నికల విషయంలో మునుపటి అనుభవం, పుట్టిన నేలపై అభిమానంతో ముందుకెళ్తున్నారు. ఈ ఎన్నికల్లో పీకే గేమ్ ఛేంజర్ అవుతారా? లేదా? అనే విషయం ఆసక్తిగా మారింది.



**ఆ పార్టీలదే హవా..!**

దశాబ్దాలుగా బిహార్‌లో కొన్ని పార్టీల హవానే కొనసాగుతోంది. లాలూ కుటుంబం దాదాపు పదమూడేళ్లు పాలించగా.. నీతీశ్ కుమార్ 18 ఏళ్లుగా అధికారంలో ఉన్నారు. ఇప్పటికీ అభివృద్ధి విషయంలో బిహార్ వెనుకంజలో ఉందనే నివేదికలు ఉన్నాయి. నిరుద్యోగం, వలసలు, అభివృద్ధికి సంబంధించి పార్టీలవి రొటీన్ ప్రకటనలే. ఇటువంటి సమయంలో సరికొత్త రాజకీయ పంథాతో బిహారీల్లో ఆశలు చిగురించే ప్రయత్నం చేస్తున్నారు పీకే. కులం, కుటుంబ రాజకీయాల నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించాల్సిన అవసరం ఉందని పిలుపునిస్తున్నారు. ఊరూరా పాదయాత్రలు చేస్తూ.. నిరుద్యోగం, సుపరిపాలన, సామాజిక న్యాయం, యువత, మహిళా సాధికారత వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఇటీవల తన వ్యూహాలకు మరింత పదును పెట్టిన ఆయన.. డిప్యూటీ సీఎం సహా అగ్రనేతల అవినీతిపైనా తీవ్ర ఆరోపణలు చేసి రాజకీయాలను మరింత వేడెక్కించారు.

**పాదయాత్రతో మొదలుపెట్టి..**

ఎన్నికల వ్యూహకర్త సేవలకు స్వస్తి పలికినట్లు ప్రకటించిన పీకే.. రెండు, మూడేళ్ల క్రితం నుంచే బిహార్‌పై శ్రద్ధ పెట్టారు. 2022లో పశ్చిమ చంపారన్ జిల్లాలో పాదయాత్ర చేపట్టి.. వందల కి.మీ తిరిగి క్షేత్రస్థాయి పరిస్థితులను కళ్లారా చూసే ప్రయత్నం చేశారు. అత్యంత పేద, బలహీన రాష్ట్రంగా ఉన్న బిహార్ రూపురేఖలను మార్చాలని నిశ్చయించుకున్నానని అప్పట్లో చెప్పారు. ఏడాది క్రితం.. (అక్టోబర్ 2, 2024) జన్‌సురాజ్ పార్టీని స్థాపించారు. సామాజిక వేత్తలు, మేధావులు, మాజీ ఉన్నతాధికారులను ఏకం చేసే ప్రయత్నం చేశారు. అధికార, విపక్షాల కంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించారు. వెనుకబడిన తరగతులు, ముస్లిం, షెడ్యూల్ కులాల వారికి ప్రాధాన్యం కల్పించారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం, ఎలాంటి నేర చరిత్రలేని కొత్త ముఖాలనూ పరిచయం చేశారు. స్థానిక పార్టీలు సామాజిక వర్గాల చుట్టూనే ఓటుబ్యాంకు రాజకీయాలు చేస్తుంటాయి. యాదవ్ (14శాతం), కుష్వాహ (4.2 శాతం), బ్రాహ్మణులు (3.6శాతం), కుర్మీ, భూమిహార్లు ప్రధాన కులాలుగా ఉన్నాయి. రాష్ట్ర రాజకీయాలు కొందరి చేతుల్లోనే బందీగా ఉన్నాయని ఆరోపిస్తున్న పీకే.. వంశపారపర్య రాజకీయాలు, మాఫియా, పార్టీలు మారే అవినీతిపరులు, నేరస్థులు రాష్ట్రానికి శాపంగా మారారని చెబుతున్నారు.

# భారత్‌పై పనిచేయని టారిఫ్

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ మీద 50 శాతం టారిఫ్ అమలు చేస్తున్నారు. అయితే ఆయన విధించిన టారిఫ్‌లు భారతదేశ జీడీపీ వృద్ధిపై ఎలాంటి ప్రభావం చూపడం లేదు. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ స్థూల దేశీయ ఉత్పత్తి వృద్ధి రేటు అంచనాను 6.6 శాతానికి పెంచింది. ఇంతకుముందు ఇది 6.4 శాతం ఉంటుందని అంచనా వేశారు. మొదటి త్రైమాసికంలో బలమైన ఆర్థిక వృద్ధితో ఈ అంచనా పెరిగింది, దాంతో అమెరికా విధిస్తున్న టారిఫ్‌లను ఎదుర్కొని భారత్ మరింత ముందుకు వెళ్తుందని స్పష్టమైంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ తన తాజా ప్రపంచ ఆర్థిక నివేదికలో 2026-27 సంవత్సరానికి వృద్ధి రేటు అంచనాను 0.2 శాతం తగ్గించి 6.2 శాతానికి పరిమితం చేసింది. 'జూలై ప్రపంచ ఆర్థిక నవీకరణ నివేదికతో పోలిస్తే, 2025 వృద్ధి రేటు అంచనా పెరిగింది' అని తన నివేదికలో ఐఎంఎఫ్ పేర్కొంది. నివేదిక ప్రకారం 'మొదటి త్రైమాసికంలో బలమైన వృద్ధి చూపింది. ఆగస్టు నుంచి భారతదేశం నుంచి దిగుమతులపై అమెరికా సుంకాలు పెంచింది. మొదట 25 శాతం టారిఫ్ విధించారు ట్రంప్. ఆపై రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు ఆపలేదన్న కారణంగా మరో 25 శాతం టారిఫ్ విధించారు. దీనితో పాటు 2026 ఆర్థిక వృద్ధి రేటు కాస్త తగ్గుతుందని' అంచనా వేసింది. ఏప్రిల్-జూన్ మధ్య భారతదేశ ఆర్థిక వృద్ధి రేటు 7.8 శాతంగా ఉంది. ఇది ఐదు త్రైమాసికాల్లో అత్యధికం. ఈ నెల ప్రారంభంలో ప్రపంచ బ్యాంకు సైతం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ ఉఆఖ వృద్ధి రేటును 6.3 శాతం నుంచి 6.5 శాతానికి పెరుగుతుందని అంచనా వేసింది.



భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని కూడా పేర్కొంది. జూలైలో భారతదేశ ఆర్థిక వృద్ధి అంచనాను సవరించింది. 2025, 2026 రెండింటికీ 6.4 శాతానికి పెంచింది. అదే సమయంలో ఏప్రిల్ 2025 ప్రపంచ ఆర్థిక విధానంలో ఆర్థిక వృద్ధి రేటు 2025కి 6.2 శాతం, 2026కి 6.3 శాతం ఉంటుందని అంచనా వేసింది. ద్రవ్య నిధి సంస్థ ప్రపంచ వృద్ధి రేటు 2024లో 3.3 శాతం నుండి 2025లో 3.2 శాతానికి తగ్గుతుందని.. 2026లో 3.1 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. జూలై ప్రపంచ ఆర్థిక దృక్పథ నివేదికలో వ్యక్తం చేసిన అంచనా కంటే ఎక్కువ. మొత్తంమీద అక్టోబర్ 2024 ప్రపంచ ఆర్థిక దృక్పథంలో విధాన మార్పులకు ముందు చేసిన అంచనా కంటే ఇది 0.2 శాతం తక్కువ. ద్రవ్య నిధి సంస్థ అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల వృద్ధి రేటు 2024లో 4.3 శాతం ఉండగా, 2025లో 4.2 శాతానికి, 2026లో నాలుగు శాతానికి దిగొస్తుంది అంచనా వేసింది

**భారత్ సాయం అవసరం**

ప్రపంచంలోనే అరుదైన ఖనిజాల విషయంలో చైనా పోకడను అమెరికా తప్పుబట్టింది. చైనాలో దొరికే ఈ అరుదైన ఖనిజాలపై అక్కడి ప్రభుత్వం కట్టడిచేస్తోందని, తద్వారా ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించింది. ఈ ధోరణిని అమెరికా సహించబోదని ఆ దేశ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ స్పష్టం చేశారు. ఈ విషయంలో చైనాను ఎదుర్కోవాలంటే తమకు భారత్ సాహాయం కావాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు దిగుమతుల వ్యవహారంలో భారత్ పై అమెరికా భారీగా పన్నులు విధించిన విషయం తెలిసిందే. అయితే, చైనా విషయంలో మాత్రం భారత్ తమకు సాహాయం చేయాలని అమెరికా కోరడం గమనార్హం. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఇటీవల ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ప్రపంచంలో మరెక్కడా లభించని అరుదైన ఖనిజాల ఎగుమతిపై చైనా ఇటీవల నియంత్రణ విధించిందని చెప్పారు. విదేశీ కంపెనీలు వాటిని దిగుమతి చేసుకోవాలంటే చైనా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలనే షరతు విధించిందన్నారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యక్ష సవాలేనని బీజింగ్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. ఇది చైనాకు, ప్రపంచ దేశాలకు మధ్య నెలకొన్న పోటీ అని ప్రపంచ పంపిణీ వ్యవస్థలపై చైనా గురిపెట్టిందని ఆయన మండిపడ్డారు. బీజింగ్ దూకుడును అమెరికా అడ్డుకుంటుందన్నారు. ఇందు కోసం భారత్, ఐరోపా దేశాల మద్దతు కావాలని వెల్లడించారు. అమెరికా ప్రపంచ శాంతిని కోరుకుంటుంటే.. చైనా ఆర్థిక యుద్ధం చేస్తోందని స్కాట్ బెసెంట్ దుయ్యబట్టారు.

# చైనాను అడ్డుకోవడానికి భారత్ మద్దతు కావాలి

**వాషింగ్టన్:** అమెరికా, చైనా మధ్య టారిఫ్‌ల కారణంగా ట్రేడ్ వార్ కొనసాగుతోంది. అరుదైన ఖనిజాలపై చైనా ఆధిపత్యం విషయంలో అమెరికా ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో చైనాకు వ్యతిరేకంగా భారత్ మద్దతు ఇవ్వాలని ఆశిస్తున్నట్లు అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో చైనాను టార్గెట్ చేసి.. ప్రపంచ పంపిణీ వ్యవస్థలపై చైనా గురిపెట్టిందని ఆరోపణలు గుప్పించారు. అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ తాజాగా ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..'అమెరికా ప్రపంచ శాంతి, ఆర్థిక స్థిరత్వం కోసం కృషి చేస్తోంది. ఇదే సమయంలో చైనా ప్రపంచంలో వార్ ఎకానమీకి ఫైనాన్స్ చేస్తోందని ఆరోపించారు. అరుదైన ఖనిజాల ఉత్పత్తి, సరఫరాపై చైనా పెంచుకుంటున్న ఆధిపత్యాన్ని అడ్డుకోవడంలో భారత్, యూరోపియన్ దేశాలు అమెరికాతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. అయితే, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆధునిక సాంకేతిక పరికరాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, రక్షణ సామగ్రి తయారీలో ఈ ఖనిజాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. చైనా ఈ వనరులలో దాదాపు 70% సరఫరాను నియంత్రిస్తుండటంతో, అమెరికా దీనిని వ్యూహాత్మక ముప్పుగా చూస్తోంది. ఇక, అక్టోబర్ 9 నుంచి అరుదైన ఖనిజాల ఎగుమతులకు అనుమతులు తప్పనిసరి చేస్తూ చైనా నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే.. ఆయన మాటల్లో స్పష్టంగా చైనాపై వ్యతిరేక ధోరణి కనిపించింది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య వివాదాలు, సాంకేతిక పరమైన పోటీ, దక్షిణ చైనా సముద్రం వివాదం వంటి అంశాలు ఇప్పటికే ఉద్రిక్తతలను పెంచాయి. ఇప్పుడు అరుదైన ఖనిజాల విషయం కూడా ఆ వివాదానికి కేంద్ర బిందువుగా మారాయి. అమెరికా ఈ వనరుల సరఫరాను చైనా నుండి స్వతంత్రంగా మార్చుకునే ప్రయత్నంలో ఉంది. భారత్ ఈ రంగంలో విస్తారమైన వనరులు కలిగి ఉండటంతో, అమెరికా వ్యూహాత్మకంగా భారత్ వైపు మొగ్గు చూపుతోంది. మరోవైపు, అమెరికా ఇటీవల భారత్‌పై కొన్ని ఉత్పత్తులపై టారిఫ్‌లు విధించడం, వాణిజ్య పరమైన అడ్డంకులు సృష్టించడం విమర్శలకు దారితీసింది. టారిఫ్‌లతో భారత్ ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తూనే, చైనాపై పోరులో మద్దతు కోరడం విరుద్ధ ధోరణిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. అయినప్పటికీ, ఖనిజాల రంగంలో భారత్ భాగస్వామ్యం అమెరికాకు వ్యూహాత్మకంగా అవసరమని విశ్లేషకులు భావిస్తున్నారు.



# ఛత్తీస్‌గఢ్‌లో 27 మంది మావోయిస్టుల లొంగుబాటు

**చర్ల:** ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాల నిరంతర ఆపరేషన్‌తో మావోయిస్టులు పెద్దఎత్తున లొంగిపోతున్నారు. సుక్మా జిల్లాలో బుధవారం ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో పది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిపై మొత్తం రూ.50 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని సూచించారు.

**బస్తర్‌లో...!**

మావోయిస్టు కంచుకోట బస్తర్‌లో సైతం గడ్చిరోలి తరహా భారీ ఎత్తున మావోయిస్టులు లొంగిపోయేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ ఉత్తర బస్తర్ డివిజన్ ఇన్‌ఛార్జి రాజ్ మాన్ సహా పలువురు లొంగిపోనున్నట్లు సమాచారం. బస్తర్ ఐజీ సుందర్ రాజ్, కాంకేర్ ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఈ మేరకు మావోయిస్టులతో చర్చలు జరుపుతున్నారు.



## 2040లో చందమామపైకి భారత వ్యోమగామి

భారత అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు ఇస్రో చీఫ్ వీ నారాయణన్ తెలిపారు. వాటిలో 80 వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్ల తయారీ, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిషన్ తయారీ వంటి లక్ష్యాలను ఏర్పరుచుకున్నట్లు వెల్లడించారు. అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 2040లో వికసిత భారత్ దూతగా భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని నారాయణ్ తెలిపారు. 2027లో చేపట్టబోయే మానవసహిత అంతరిక్షయాత్ర మిషన్ ట్రాక్‌లో ఉందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత చంద్రయానం చేపట్టాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని.. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు ఇస్రో చీఫ్ తెలిపారు. కొన్నేళ్ల క్రితం అంతరిక్షరంగంలో రెండు లేక మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై అధ్యయనం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ అన్నారు.

## ప్రాణాంతక ఇంజెక్షనా? ఉరిశిక్షా?



దిల్లీ: దేశంలో మరణశిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధానాన్ని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బుధవారం అత్యున్నత న్యాయస్థానం విచారణ జరిపింది. అయితే మరణశిక్ష అమలు విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దీనికి ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌ను సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేశారు. కనీసం మరణశిక్ష పడిన ఖైదీకి.. ఉరితీతా? లేదా ప్రాణాంతక ఇంజెక్షనా? అని ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. "అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. దీని వల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలింది" అని పిటిషనర్ అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. పిటిషనర్ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి దాన్ని పరిగణించేలా చూడాలని ప్రభుత్వం తరఫున వాదిస్తున్న న్యాయవాదికి సూచించారు. అయితే, పిటిషనర్ సూచన సాధ్యమయ్యేది కాదని.. దాన్ని ఇప్పటికే తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు కేంద్రం తరఫు కౌన్సిల్ కోర్టుకు వివరించింది. ఇది విధానపరమైన నిర్ణయమని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని గతంలో పరిశీలించినట్లు కోర్టుకు తెలిపారు. కేంద్రం సమాధానంపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. "కాలానుగుణంగా ఎన్నో అంశాల్లో మార్పులు వచ్చాయి. కానీ, ప్రభుత్వం మాత్రం ఆ మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా లేదు. అదే ఇక్కడ సమస్యగా మారింది" అని వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుతానికి దీనిపై తాము ఎలాంటి విధానపరమైన ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబరు 11వ తేదీకి వాయిదా వేసింది.

## 57 మంది అభ్యర్థులతో జేడీయూ తొలి జాబితా



**పట్నా:** బీహార్‌లో నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. సీట్ల కేటాయింపు విషయంలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌ఎడీఏ)లో తర్జన భర్జనలు జరుగుతుండగా, ఇదే సమయంలో సీఎం నితీష్ కుమార్‌కు చెందిన జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) బుధవారం 57 మంది అభ్యర్థులతో కూడిన మొదటి జాబితాను విడుదల చేసింది. రాబోయే ఎన్నికల్లో పోటీ చేయబోయే కీలక అభ్యర్థుల్లో సోన్‌బార్సా నుండి రత్నేష్ సదా, మోర్వా నుండి విద్యాసాగర్ నిషాద్, ఎక్మా నుండి ధుమల్ సింగ్, రాజ్‌గిర్ నుండి కౌశల్ కిషోర్ ఉన్నారు. ఈ జాబితాలో పలువురు సీనియర్ నేతలు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న విజయ్ కుమార్ చౌదరి.. సరాయ్ రంజన్ నుంచి పోటీ చేయనున్నారు. ఆలంనగర్ నుంచి నరేంద్ర నారాయణ్ యాదవ్, బీహారీగంజ్ నుంచి నిరంజన్ కుమార్ మెహతా, సింగేశ్వర్ నుండి రమేష్ రిషి దేవ్, మాధేపురా నుండి కవితా సాహ్, మహిసి నుండి గండేశ్వర్ షా, కుశేశ్వరస్థాన్ నుంచి అతిరెక్ కుమార్ ఎన్నికల బరిలోకి దిగనున్నారు. ఇతర ప్రముఖ అభ్యర్థుల విషయానికొస్తే అనంత్ కుమార్ సింగ్ (మొకామా), శ్యామ్ రజక్ (ఫుల్వారీ), కౌశల్ కిషోర్ (రాజ్‌గిర్), ధుమల్ సింగ్ (ఎక్మా), మహేశ్వర్ హజారీ (కళ్యాణ్‌పూర్), రత్నేష్ సదా (సోన్‌బర్సా), సంతోష్ కుమార్ నిరాలా (రాజ్‌పూర్), మదన్ సాహ్ని (బహదూర్‌పూర్), శ్రీష్వా సింఘ్‌పూర్‌పూర్), (గ్రైఘాట్) విద్యా సాగర్ సింగ్ నిషాద్.. మోర్వా నుంచి పోటీ చేస్తున్నారు.

## త్వరలో వందేభారత్ 4.0

### కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్


**ఇంటర్నెట్‌డెస్క్:** భారతదేశపు సెమీ-హై-స్పీడ్ రైళ్ల జాబితాలో తర్వాత వర్షన్ రానుంది. వందేభారత్ 4.0ను అభివృద్ధి చేయనున్నట్లు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం ప్రకటించారు. ఎగుమతి గిరాకీలకు అనుగుణంగా దాని రూపకల్పన ఉంటుందని వెల్లడించారు. రైళ్ల ఆధునిక సాంకేతికత విషయంలో దేశాన్ని గ్లోబల్ సప్లయిర్‌గా మార్చేదిశగా ఇది కీలక అడుగు కానుందని వెల్లడించారు. సీఐఐ ఇంటర్నేషనల్ రైల్ కాన్ఫరెన్స్‌లో కేంద్రమంత్రి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధిపై బలంగా దృష్టి సారించిందని వెల్లడించారు. 11 ఏళ్లలో 35,000 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్‌ల నిర్మాణం జరిగిందని చెప్పారు. జపాన్ బుల్లెట్ రైల్ నెట్‌వర్క్ మాదిరిగానే హైస్పీడ్ ప్యాసింజర్ రైల్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు. గరిష్ఠంగా గంటకు 350 కి.మీ వేగంతో రైలు ప్రయాణించేలా వాటి డిజైన్ ఉంటుందని తెలిపారు.

# కాంతారను కాపాడిన కోర్టు తీర్పు



బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తున్న కాంతార చాప్టర్ 1 ఏ లెజెండ్ ఇంకా థియేటర్ రన్ బలంగా కొనసాగిస్తూనే ఉంది. తెలుగులో నెమ్మదించినప్పటికీ మళ్లీ దీపావళికి పికప్ అవుతుందన్న నమ్మకం బయ్యర్లలో కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా విడుదలకు ముందు కర్ణాటక ప్రభుత్వం తీసుకొచ్చిన ధరల నియంత్రణ జిఓ మీద హెూంబాలే ఫిలిమ్స్ తో పాటు మల్టీప్లెక్స్ అసోసియేషన్ కోర్టుకు వెళ్లడం, వాళ్లకు అనుకూలంగా వాయిదా తీర్పు రావడం చేసిన మేలు అంతా ఇంతా కాదు. ఇప్పటిదాకా శాండల్ వుడ్ లో కాంతారా చాప్టర్ 1 వసూలు చేసిన గ్రాస్ సుమారు 160 కోట్లకు పైనే ఉంటుందని అక్కడి ట్రేడ్ రిపోర్ట్. ఒకవేళ జిఓ యధాతథంగా అమలైపోయి టికెట్ రేట్ 200, 236 రూపాయలు మించకపోయి ఉంటే ఇప్పుడొచ్చిన మొత్తంలో కనీసం 50 కోట్లకు పైగా చిల్లు పడేదని ఓపెన్ గా చెప్పేస్తున్నారు. అంటే ఒక పెద్ద ఏరియాకు పాడుకున్నంత సొమ్ము ఇది. ఈ రకంగా చూసుకుంటే న్యాయస్థానం జడ్జ్ మెంట్ వల్ల కాంతారా చాలా పెద్ద ప్రయోజనం పొందింది. ఎందుకంటే బెంగళూరు మల్టీప్లెక్సుల్లో స్క్రీన్లు, వసతులను బట్టి 500 నుంచి 2000 రూపాయల దాకా టికెట్ రేట్లు ఉన్నాయి. అవన్నీ తగ్గించుకోవాల్సి వచ్చేది. తీర్పుకు ముందు దాన్ని పాటించారు కూడా. ఆ కొంత టైంలోనే జనాలు తక్కువ ధరల్లో ఎంజాయ్ చేశారు. అయితే కోర్టు ఇచ్చింది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. త్వరలో జరగబోయే వాయిదాలో సిద్దరామయ్య సర్కార్ తమవైపు వాదనలతో సిద్ధంగా ఉంది. ఒకవేళ అవి బలంగా ఉంటే జీవో మళ్లీ తిరగదోడే అవకాశాలు లేకపోలేదు.

# సాయితేజ్ పాన్ ఇండియా సినిమా



మెగాహీరో సాయితేజ్ నుంచి గత రెండేళ్లుగా ఎలాంటి సినిమా రాలేదు. 2023లో 'విరూపాక్ష'తో సక్సెస్ అందుకున్నప్పటికీ.. పవన్‌తో కలిసి నటించిన 'బ్రో' ఫ్లాప్ అయింది. మళ్లీ ఇన్నాళ్లకు 'సంబరాల ఏటిగట్టు' అనే మూవీతో రాబోతున్నాడు. సాయితేజ్ పుట్టినరోజు సందర్భంగా ఇప్పుడు గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయబోతున్నారు. గ్లింప్స్ బట్టి చూస్తే మాస్ యాక్షన్ మూవీ అని క్లారిటీ వచ్చింది. అయితే విజువల్స్ అన్నీ 'కేజీఎఫ్'లో నరాచీని గుర్తుచేసేలా కనిపించాయి. సాయితేజ్ బాడీ బిల్డింగ్ అంతా బాగానే ఉంది. గ్లింప్స్‌లోనూ కథ ఎలా ఉండబోతుందనే రివీల్ చేశారు. లెక్క ప్రకారం గత నెలలోనే సినిమా రిలీజ్ చేస్తామని చాన్నాళ్ల క్రితం ప్రకటించారు. కానీ షూటింగ్ ఇంకా జరుగుతూనే ఉంది. ఇప్పుడు కూడా గ్లింప్స్‌లో మూవీ రిలీజ్ డేట్ వేయలేదు. మరి ఈ ఏడాది తీసుకొస్తారా లేదంటే వచ్చే ఏడాది థియేటర్లలోకి మూవీ వస్తుందా అనేది చూడాలి?

# అలాంటి సీన్స్ చేయడానికి భయపడ్డాను



బాలీవుడ్ యంగ్ హీరోయిన్ సోనమ్ బజ్వా వరుస సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్స్‌ను తన ఖాతాలో వేసుకుంటుంది. ఇటీవల 'హౌస్‌ఫుల్-5' మూవీతో సూపర్ హిట్ అందుకుంది.ప్రస్తుతం 'ఏక్ దివానే కి దివానీయత్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. హర్షవర్ధన్ హీరోగా నటిస్తున్న ఈ మూవీ అక్టోబర్ 21న విడుదల కానుంది. ఈ క్రమంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనమ్ ఆసక్తికర కామెంట్స్ చేసింది. "పంజాబ్‌లో అందరూ ఒకే అంటారా అని ఆలోచించి.. నేను బాలీవుడ్‌లో కొన్ని ఆఫర్‌లను వదులుకున్నాను.మా ఇంట్లో వాళ్ళు కూడా చూస్తారు కదా అనే మనస్తత్వం నాకు ఉంది. ఆ సమయంలో కిస్సింగ్ సీన్స్ చేయడానికి నేను చాలా భయపడ్డాను. ప్రజలు దానికి ఎలా స్పందిస్తారు? నన్ను మార్చిన నా కుటుంబం ఎలా స్పందిస్తారు? ఇది కేవలం సినిమా కోసమే అని నా కుటుంబం అర్థం చేసుకుంటుందా? అనే ప్రశ్నలు నా మనసులో చాలా మెదిలాయి. చాలా రోజులు అలాంటి ఆలోచనలతోనే సతమతమయ్యాను. రెండు సంవత్సరాల క్రితం నేను చివరికి మా అమ్మానాన్నలతో దీని గురించి మాట్లాడాను. దానికి వారు 'అవును, అది సినిమా కోసమే అయితే పర్వాలేదు' అని అన్నారు. అది విన్న తర్వాత నేను చాలా షాక్ అయ్యాను. ఆ తర్వాత నేను ఆలోచిస్తూనే ఉన్నాను. నేను వారితో ఎందుకు ముందుగా మాట్లాడలేదా? అని ఫీల్ అయ్యాను. చాలా ఆలోచనలు పెట్టుకొని దాని గురించి ప్రస్తావించడానికి కూడా నేను సిగ్గుపడ్డాను. కానీ వారు మాత్రం ఇది సినిమా కోసం కాబట్టి మాకు ఎటువంటి సమస్య లేదు నటించమని చెప్పారు. అందుకే అప్పటినుంచి ఎలాంటి పాత్రలైనా చేయాలని డిసైడ్ అయ్యాను. విభిన్న పాత్రలో నటించాలని ఉంది" అని చెప్పుకొచ్చింది.

# రెండో స్థానంలోకి దూసుకువచ్చిన పాక్.. టీమిండియా ఏ ప్లేస్‌లో ఉందంటే?

## స్పోర్ట్స్



ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2025-27 సీజన్‌లో పాకిస్తాన్ శుభారంభం చేసింది. సొంతగడ్డపై సౌతాఫ్రికాతో తొలి టెస్టులో ఘన విజయం సాధించింది. స్పిన్‌కు అనుకూలించే పిచ్‌పై రాణించి.. పర్యాటక సఫారీ జట్టును 93 పరుగుల తేడాతో ఓడించింది. తద్వారా డబ్ల్యూటీసీ తాజా ఎడిషన్‌లో తొలి గెలుపు నమోదు చేసింది.

**రెండో స్థానానికి దూసుకువచ్చిన పాక్**

ఈ క్రమంలో డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో పాకిస్తాన్ రెండో స్థానానికి దూసుకువచ్చింది. ఇప్పటికి ఆడిన ఒక్క మ్యాచ్‌లో గెలవడం ద్వారా.. వందకు వంద విజయ శాతం నమోదుతో ఊహించని రీతిలో టాప్-2లోకి చేరుకుంది. ఇక ఈ పట్టికలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది.

**ఆసీస్ వందకు వంద శాతం**

డబ్ల్యూటీసీ 2025-27లో ఆసీస్ జట్టు తొలుత వెస్టిండీస్‌తో తలపడింది. విండీస్ వేదికగా జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో ఆతిథ్య జట్టును 3-0తో వైట్‌వాష్ చేసింది. ఇక మూడో స్థానంలో ఉన్న శ్రీలంక.. స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో ఒకటి డ్రా చేసుకుని.. రెండో మ్యాచ్‌లో గెలుపొందింది. ఇక ఈ సీజన్‌లో ఇప్పటికే ఏడు మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న టీమిండియా ప్రస్తుతం నాలుగో స్థానంలో కొనసాగుతోంది. తొలుత ఇంగ్లండ్ పర్యటన రూపంలో కఠిన సవాలు ఎదుర్కొన్న గిల్ సేన.. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు గెలిచి.. ఒకటి డ్రా చేసుకుంది. మరో రెండింటిలో ఇంగ్లండ్ చేతిలో ఓడిపోయింది. తాజాగా స్వదేశంలో వెస్టిండీస్‌తో రెండు టెస్టులు ఆడిన టీమిండియా.. 2-0తో విండీస్‌ను వైట్‌వాష్ చేసింది. తద్వారా ఇప్పటి వరకు నాలుగు విజయాలు, రెండు ఓటములు, ఒక డ్రా ద్వారా 52 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది. ఇక టీమిండియాపై రెండు టెస్టులు గెలిచిన ఇంగ్లండ్.. ఒకటి డ్రా చేసుకోవడం ద్వారా మొత్తంగా 26 పాయింట్లతో టాప్-5లో నిలిచింది.

**ఖాతా తెరవని విండీస్**

కాగా ఈ సీజన్‌లో ఇప్పటికి ఐదు టెస్టులు ఆడిన వెస్టిండీస్ మాత్రం ఇంత వరకు గెలుపు ఖాతా తెరవలేదు. కనీసం ఒక్క మ్యాచ్‌నైనా డ్రా కూడా చేసుకోలేకపోయింది. దీంతో సున్నా పాయింట్లతో ఎనిమిదో స్థానంలో ఉంది. ఇక ఇప్పటి వరకు న్యూజిలాండ్ డబ్ల్యూటీసీ 2025-27 ప్రయాణం మొదలుపెట్టనే లేదు. ?

**పాయింట్లు ఇలా**

కాగా డబ్ల్యూటీసీ నిబంధనల ప్రకారం.. టెస్టు గెలిచిన జట్టుకు పన్నెండు పాయింట్లు వస్తాయి. ఒకవేళ ఇరుజట్ల మధ్య మ్యాచ్ డ్రా అయితే.. నాలుగు పాయింట్లు.. టై అయితే ఆరు పాయింట్లు ఇస్తారు. ఇక 2017లో తొలిసారి డబ్ల్యూటీసీ ప్రవేశపెట్టగా 2019 నాటి ఫైనల్లో న్యూజిలాండ్ టీమిండియాను ఓడించి.. మొట్టమొదటి చాంపియన్‌గా అవతరించింది. ఇక 2019-23 ఫైనల్లో ఆస్ట్రేలియా టీమిండియాపై గెలుపొంది టైటిల్ సాధించగా.. 2023-25 ఫైనల్లో సౌతాఫ్రికా ఆస్ట్రేలియాను చిత్తు చేసి ఐసీసీ గద గెలుచుకుంది. ఇ?ప్పటికి రెండుసార్లు ఫైనల్ చేరినా రన్నరప్‌తోనే సరిపెట్టుకున్న టీమిండియా.. కొత్త కెప్టెన్ శుబ్‌మన్ గిల్ సారథ్యంలోనైనా పని పూర్తి చేయాలని పట్టుదలగా ఉంది.

**పాకిస్తాన్ వర్సెస్ సౌతాఫ్రికా తొలి టెస్టు**

వేదిక: గడాఫీ స్టేడియం, లాహెూర్
టాస్: పాకిస్తాన్.. తొలుత బ్యాటింగ్
పాక్ తొలి ఇన్నింగ్స్ స్కోరు: 378
సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్ స్కోరు: 269
పాక్ రెండో ఇన్నింగ్స్ స్కోరు: 167
సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ స్కోరు: 183
ఫలితం: సౌతాఫ్రికాపై 93 పరుగుల తేడాతో పాక్ గెలుపు.

## వెనక్కి వచ్చేసిన స్టార్ ఆల్‌రౌండర్.. శివం దూబేకు ఏమైంది?



**ముంబై :** టీమిండియా ఆల్‌రౌండర్ శివం దూబే తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా టూరుకు రెండు వారాల ముందు అతనికి వెన్ను నొప్పి వచ్చినట్లు ఓ మీడియా కథనం ద్వారా తెలిసింది. అక్టోబర్ 29 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్‌కు భారత జట్టులో శివం దూబే ఉన్నాడు. వాస్తవానికి శివం దూబే ముంబై జట్టు తరపున రంజీలో ఆడాల్సి ఉన్నది. జమ్మూకశ్మీర్‌తో జరిగే రంజీ మ్యాచ్‌లో ఆడేందుకు కొన్ని రోజుల క్రితం దూబే జమ్మూకు వెళ్లాడు. కానీ అక్కడ ఉన్న కోల్డ్ వెదర్ వల్ల శివం దూబే ఇబ్బంది పడినట్లు తెలుస్తోంది. ప్రాక్టీస్ సమయంలో అతని వెన్ను పట్టేసినట్లు రిపోర్టు ద్వారా తెలుస్తోంది. గాయం తీవ్రం కాకముందే ముంబై జట్టు జాగ్రత్త పడింది. దీంతో అతను మంగళవారం తిరిగి ముంబై చేరుకున్నాడు. మెడికల్ టీమ్ ఇచ్చిన సలహా మేరకు దూబే రెస్టు తీసుకోనున్నాడు. ఆసీస్ టూరుకు ప్రకటించిన 16 మంది సభ్యుల టీ20 బృందంలో శివం దూబే ఉన్నాడు. అయితే ఆ భారీ టూరుకు ముందే దూబేకు గాయం కావడం కొంత ఆందోళనకరంగా కనిపిస్తున్నది. కానీ ఆ సిరీస్ ప్రారంభం కావడానికి ముందే దూబే మళ్లీ ఫిట్ అవుతాడని ఓ మీడియా తన కథనంలో తెలిపింది. ఈ వారం చివరలోగా శివం దూబే ఫిట్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు ముంబై టీమ్ నిపుణులు చెబుతున్నారు.

## చెలరేగిన షమీ.. భారత సెలెక్టర్లకు దిమ్మతిరిగే కౌంటర్



ఆస్ట్రేలియా పర్యటనకు తనను ఎంపిక చేయని భారత సెలెక్టర్లకు వెటరన్ పేసర్, బెంగాల్ ఆటగాడు మహ్మద్ షమీ దిమ్మతిరిగే కౌంటరిచ్చాడు. ఇవాళ (అక్టోబర్ 15) ప్రారంభమైన రంజీ ట్రోఫీలో ఉత్తరాఖండ్‌పై 4 బంతుల్లో 3 వికెట్లు తీసి టీమిండియాకు అడేందుకు 100 శాతం అర్హుడినన్న సందేశం పంపాడు. షమీ తీసిన 3 వికెట్లలో రెండు క్లీన్ బౌల్డ్‌లు కాగా.. మరొకటి క్యాచ్ ఔట్. షమీతో పాటు ఇషాన్ పోరెల్ (15-3-40-3), సూరజ్ సింధు జైస్వాల్ (19-4-54-4) చెలరేగడంతో ఉత్తరాఖండ్ 72.5 ఓవర్లలో 213 పరుగులకే చాపచుట్టేసింది. ఉత్తరాఖండ్ ఇన్నింగ్స్‌లో భుపేన్ లాల్వాని (71) ఒక్కడే రాణించాడు. మిగతా ఆటగాళ్లలో కనీసం ఒక్కరూ 30 పరుగుల మార్కును తాకలేకపోయారు. ఇదిలా ఉంటే, గత కొంతకాలంగా షమీని భారత సెలెక్టర్లు ఉద్దేశపూర్వకంగా పక్కకు పెడుతున్నారన్న ప్రచారం జరుగుతుంది. 2023 వన్డే ప్రపంచకప్‌లో ఊహలకందని రీతిలో రాణించిన షమీ.. గాయం కారణంగా ఏడాదికాలం పాటు ఆటకు దూరంగా ఉన్నాడు. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఈ ఏడాది స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన పరిమిత ఓవర్ల సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. ఆతర్వాత ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా ఆడిన షమీ.. ఏడు నెలలుగా జట్టుకు దూరంగా ఉన్నాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించి, దేశవాలీ క్రికెట్‌లో రాణిస్తున్నా సెలెక్టర్లు షమీని పట్టించుకోవడం లేదు. అతను చివరిగా 2023 జూన్‌లో టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఇటీవలి ఇంగ్లండ్ పర్యటనకు అతన్ని ఎంపిక చేస్తారని అంతా అనుకున్నారు. అయితే అలా జరగలేదు. తాజాగా ఆస్ట్రేలియా పర్యటనకైనా ఎంపిక చేస్తారని షమీ పూర్తి విశ్వాసంతో ఉన్నాడు. సెలెక్టర్లు ఈసారి కూడా పట్టించుకోలేదు. తాజాగా అతను ఆసీస్ పర్యటనకు ఎంపిక కాకపోవడంపై స్పందించాడు. ఫిట్‌నెస్ సాకుగా చూపిస్తూ నన్ను పక్కకు పెట్టారు. ఫిట్‌నెస్ లేకపోతే రంజీ ట్రోఫీలో ఎలా ఆడతానన్న అర్థం వచ్చేలా వ్యాఖ్యానించాడు. సెలెక్లరు?, కోచ్, కెప్టెన్ అనుకుంటేనే తాను జట్టులో ఉంటానని అన్నాడు. ఈ వాఖ్యలు చేసిన తర్వాత షమీ బంతితోనే సెలెక్టర్లను సమాధానం చెప్పాలని అనుకున్నాడు. అలాగే చేశాడు. ముమ్ముందైనా సెలెక్టర్లు షమీని పరిగణలోకి తీసుకుంటారో లేదో చూడాలి.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.